
# అమరసంధ్య



## పెద్దిభొట్ల సుబ్బరామయ్య

బస్సు ఒక్క కుదుపుతో ఆగింది.

సీటు వెనక తల ఆనించి నిద్ర మత్తుతో కునికిపాట్లు పడుతున్న రాజారావు కళ్లు విప్పి చూశాడు. కండక్టరు తననే చూసి "మాష్టారూ! మీరిక్కడే దిగాలి, త్వరగా రండి." అనడంతో ప్రస్తుతంలోకి వచ్చి చేతి సంచితో కదిలివచ్చి బస్సుదిగి నిలబడ్డాడు. తర్వాత ఒక్కసారి చుట్టూ చూసి, అనుమానంతో "రైట్" అనబోతున్న కండక్టరును ఆపి, "ఏమండీ! మీరు పొరబడలేదు కదా కొంపదీసి ఇక్కడ చుట్టుపక్కల ఏ ఊరు వున్నట్టు లేదే...!" అన్నాడు. కండక్టరు వోపికగా లేని చిరునవ్వు నవ్వి పొరబడలేదని చెప్పుటానికి చూస్తూ "నేనేమి పొరబడలేదు. అదుగో! ఆ కాలిబాట కనిపిస్తున్నదే, దానివెంట మరో మూడు మైళ్లు నడవబోతారా మీరు....." అని చెప్పి, తర్వాత పెద్దగా 'రైట్' అని అరిచాడు.

బస్సు వేగంగా కదిలి కొద్ది క్షణాలలో చూపుమేరకూడా దాటి వెళ్ళిపోయింది.

రాజారావు అలాగే కొద్ది క్షణాలు నిలబడిపోయాడు. అతనికేమీ పాలుపోలేదు. ఒక్కసారి తన ఎడమవైపు దృష్టి సారించాడు. విశ్రమిస్తున్న ఒరిగిన ఆ కొండ రెండు అలసిన పెద్దలల్లే పరిసరాలన్నీ స్పష్టంగానే కనబడుతున్నాయి. అటువైపు అన్నీ వరిచేలు, తోటలు, దట్టంగా ఏపుగా పెరిగి ఉన్నాయి. పచ్చని కాగితం మీద మరింత పచ్చని సిరా వొలకబోసినట్టున్నదా పైన అంతా. తనకు కొద్ది గజాల దూరంలో పెద్ద చింతచెట్టు ఒకటి విసురు గాలికి తల వూపుతూ బ్రహ్మ రాక్షసిలా నిలబడి ఉంది. ఆ చెట్టుని కొమ్మలలో కలగుండు పడి విసురు గాలి వీస్తున్న చప్పుడు, పై మబ్బుల తెరల మధ్యనుంచి, పై చిన్న ప్రపంచం మీదకి చిరునవ్వు చిందిస్తున్న అక్కడక్కడ ప్రకాశించే నక్షత్రాలు, ఆకాశంలో నక్షత్రాలు కూడా తెల్లని ఒక్క నక్షత్రం తొంగిచూసి మబ్బు తెరలలో మినుకుమినుకుమని మెరుస్తున్నది. ఆ ఒంటరి నక్షత్రం ఎందుకో ప్రత్యేకంగా ప్రకాశించడం గమనించి రాజారావు తేరుకుని నిట్టూర్పు విడిచాడు.

అతడు సిగరెట్టు కాల్చుకుందామని, సంచి నేల మీద ఉంచి జేబులో చేయి పెట్టాడు. అగ్గిపెట్టెనూ, సిగరెట్టు పెట్టెనూ ఇవతలకి తీయబోయినవాడల్లా తన కుడిపక్కకు చూసి భయంతో కొయ్యబారిపోయాడు. ఒక్క క్షణం నేను భూమి ఆగిపోయినట్టయింది. వాలుకుతున్న కుడిచేయి దాన్ని జేబులో నుంచి ఇవతలకి వచ్చింది. అతడు ఒక్క క్షణం ఆగి గుండె దిటవు చేసుకుని మళ్ళీ అటు చూశాడు. ఆ పక్క కొన్ని గజాల దూరంలో ఎవరో మనిషి రోడ్డు పక్కనే కూర్చుని ఉన్నాడు. తెల్లటి గుడ్డ నొకదాన్ని ముసుగు కప్పుకుని కూర్చున్నట్టున్నాడు. 'కొంపదీసి అతడేమైనా భూతమో, దయ్యమో కాదుకదా!' అనిపించింది రాజారావుకు. తర్వాత ధైర్యం తెచ్చుకుని అటువైపు కొన్ని అడుగులు వేశాడు. అతణ్ణి పరీక్షగా గమనించిన తర్వాత అతనికే పెద్దగా నవ్వు వచ్చింది. తాను ఎవరో మనిషిగా భ్రాంతిగా భావించింది ఆ మైలురాయని తెలిసిన తర్వాత అతనికి నవ్వు నిలిచిపోలేదు. పెద్దగా, మరింత పెద్దగా ఆ నిర్జన ప్రదేశంలో రోడ్డు పక్కన నిలబడి తనలో తానే నవ్వుకున్నాడు.

కొద్ది క్షణాల తర్వాత సిగరెట్టు ఇవతలికి తీసి అగ్గిపుల్ల వెలిగించి ఆ వెలుగులో చేతి గడియారం చూశాడు. తొమ్మిది గంటలు అయింది. ఇంకా అక్కడే తాను ఉంటున్న పట్నంలో అయితే ఎంత హాయి! పది ఇక్కడ ఇంత భయంకరంగా ఎప్పుడూ ఉండదక్కడ, అయినా తన తొందరపాటు కాకపోతే ఈ సమయంలో ఈ ప్రయాణం ఏమిటి? పొద్దు వాలాక రేపు ఉదయం బయలుదేరినా ఎంతో బాగుండేది. అయినా ఇప్పుడు ఏమి చేయగలిగింది గనుక!

అతడు మైలురాయి మీద కూర్చుని కాలు చాపుకొని సిగరెట్టు పీలుస్తూ కాలిబాట వంక చూశాడు. అది నల్లని నేలలో సన్నగా తెల్లగా కనిపిస్తున్నది. పెద్ద కొండచిలువలా మెలికలు తిరిగి పచ్చని తోటల మధ్యగా సాగిపోతున్నది. ఆ బాట వెంట తాను వెళ్ళవలసిన మూడు మైళ్ళ దూరం నడిచి వెళ్ళాలని అనుకుంటేనే బాధగా ఉంది. "ఎందుకొచ్చిన ప్రయాణంరా భగవంతుడా" అనిపిస్తున్నది. ఆ దోవ కటిక చీకటి నిండి ఉన్న చెట్లూ, పొదలూ, చేలూ ఉన్నాయి. ఏ పొదలో నుంచి ఏ పాము వచ్చి కాటు వేసినా తనకు 'అయ్యో' అనే దిక్కు కూడా లేకుండా అయిపోవాలి. తెల్లవారిన తర్వాత ఎవరైనా చూస్తే, దిక్కులేని శవమని దయతలచి నాలుగు కట్టెపుల్లలు పేర్చి—ఇక్కడ వాటిని కొని పక్కన పేరుగా—అగ్గి పెడతారు. ఎవరూ చూడకపోతే అదీ లేదు. రాబందులు పీక్కుతింటాయి.

రాజారావుకు తన ఆలోచనల ధోరణికి నవ్వు వచ్చింది. 'ఛీ! ఏమిటీ పాడు ఆలోచనలు...' అనుకుని మైలురాయి దిగి సంచి చేతి

లోకి తీసుకుని కాలిబాట వెంట నడవటం ప్రారంభించాడు.

ఎక్కడో ఏదో పక్షి అరుస్తున్నది. చల్లనిగాలి విసురుగా వీస్తున్నది. కీచురాళ్ల నిర్విరామంగా, కర్ణ కఠోరంగా వినిపిస్తున్నది. ఆకాశం మేఘావృతమై నిండు కుండలా ఉంది. ఇంతకు ముందు ఎర్రగా రక్తకాంతులతో ప్రకాశించిన నక్షత్రం కూడా ఇప్పుడు మబ్బుల మాటున చిక్కుబడిపోయింది. కాలిబాట కుడివైపున దూరంగా కనిపిస్తున్న ఎత్తయిన చెట్ల గుంపు, ఏదో భయంకర మృగం కూర్చుని ఉన్నట్టుగా ఉంది. రాజారావుకు అటు చూస్తే వొళ్ళు జలదరించింది.

కొద్ది దూరం నడిచిన తర్వాత అతడు భయంతో కెవ్వుమన్నంత పని చేశాడు. కాలికి ఏదో చుట్టుకున్నది. అతడు వొంగి దాన్ని చేతితో విదిలించబోయాడు. అది అతని చేతికి చుట్టుకున్నది. అతడు నెమ్మదిగా గుండె దిటవు చేసుకుని దాన్ని కళ్లకు దగ్గరగా ఉంచి చూశాడు. అది పాము కుబుసం. పొడుగైన సిల్కు గుడ్డ పేలికలా ఉంది. అతడు తనలో తను నవ్వుకుని దానిని పక్కకు విసిరివేసి మళ్లీ నడవటం ప్రారంభించాడు. కొద్ది గజాలు నడిచి జేబులో నుంచి సిగరెట్టు తీసి కాల్చుకున్నాడు ఆ వెలుతురులో చూస్తే పై ట్రేడ్‌మార్కు కాయితం చింపి వేయబడిన ఆ అగ్గిపెట్టెలో మరి రెండు పుల్లలు మాత్రమే ఉన్నాయి. సిగరెట్లు ఫరవాలేదు. నిండు పెట్టెలో తానిప్పటికి మూడు మాత్రమే కాల్చాడు.

అతని కెదురుగా ఆకాశంలో పై నుంచి క్రింది వరకూ పెద్ద వెలుగురేఖ గీచినట్టు మెరుపు మెరిసింది. నల్లని ఏనుగుల వలె ఉన్న మబ్బులు ఆకాశరాజ్యంలో కొలువుదీరి 'మన ప్రతాపం ఎప్పుడు ప్రదర్శించాలి ?' అనే విషయంమీద సమాలోచనలు జరుపుతున్నట్టున్నాయి. చల్లని గాలి ముందునుంచే తన ప్రయత్నం ప్రారంభించి కత్తిలాగా చురుకుగా వేగంగా వీస్తున్నది.

రాజారావు మనస్సులో ఇప్పుడివేవీ లేవు. అతడు యంత్రవతుగా కాలిబాట వెంట నడిచి పోతున్నాడు. ఆ నడక యిప్పు డంత బాధగా లేదు. బయట చలిగాలి కత్తిలాగా తన ప్రతాపం చూపుతూ వీస్తున్నప్పటికీ అతని మనసు తో వెచ్చగా ఉంది. అందుకు కారణం వరలక్ష్మి. ఆపిల్ల ఇప్పు డతని మనసులో బంగారపు బొమ్మలా మెదలుతున్నది. ఇంతవరకూ జరిగిపోయిందేదో జరిగిపోయింది. కాని యిక అలా వీలులేదు. వర లక్ష్మి తనది కావాలి. ఎప్పుడో ఏదో సందర్భంలో తన తల్లి వర్ణించి చెప్పిన వరలక్ష్మి రూపు తన మనసులో హత్తుకుపోయింది. ఆమె దివ్యసుందరి వలె వెలుగులు చిమ్ముతూ తన మనసులో అత్యంత మనోహరంగా నిలబడి ఉండగా బయటి ప్రపంచం లోని క్షుద్రమైన చలిగాలి వోడిపోక ఏంచేస్తుంది?

రాజారావు గర్వంగా వూపిరి పీల్చాడు. 'వరలక్ష్మి తనది' అనే భావం అతనికి ఎంతో సంతృప్తి కలిగించింది అతని నడక వేగం హెచ్చింది. హుషారుగా యీల వేస్తూ త్వర త్వరగా నడవసాగాడు.

* * *

అతడు అగ్గిపుల్ల వెలుతురులో చేతిగడియారం చూసుకుని "పదిన్నర .... అంటే నాలుగు మైళ్ళూ గంటన్నరలో నడిచా మన్నమాట" అనుకున్నాడు.

## గొలుసుకథ ప్రారంభం :

అతడిప్పుడు వూరు చేరుకుని దేవాలయం ముందు నిలబడి ఉన్నాడు. అంత చీకటిలోనూ దేవాలయం గోడమీద ఉన్న ఎరుపు తెలుపు చారలు కనిపిస్తూనే ఉన్నాయి. లోపలి నుంచి ఎవరిదో దగ్గు వినిపిస్తున్నది.

రాజారావు ముందుకు అడుగు వేయబోయిన వాడల్లా చివాలున ఆగిపోయాడు. అతని ముంజేతి మీద పెద్ద వర్షపు చినుకు ఒకటి పడింది. మరి కొద్ది క్షణాలలోనే తన వెనరో తరుముకుని వచ్చినట్టు హఠాత్తుగా పెరిగి ఉధృతంగా వర్షం పడటం ప్రారంభించింది. అతడు తటాలున గుడి లోపలికి పరుగెత్తి మంటపంలో తలదాచుకున్నాడు. అయినా ఆ కొద్ది గజాలు పరుగెత్తి వచ్చే లోపలే వర్షం అతని తడిపివేసింది. ఆ కాస్సేపటిలోనే కంకరరాళ్లతో కొట్టినట్టయింది.

అతడు మంటపంలో నిశ్చలంగా నిలబడి పై నుంచి పడుతున్న వర్షపు ధారల వంక చూస్తూ ఉండిపోయాడు. మంటపంలో ఉన్న చిన్న దీపపు ప్రమిద వెలువరిస్తున్న మందమైన కాంతిలో కింద కొంత మేర కనిపిస్తున్నది కొద్ది నిముషాల వానకే మండటపం ముందు నీళ్లు నిలిచాయి. ఇంకా వర్షం దారుణంగా చప్పుడు చేస్తూ కుంభ



పొలంగా పడుతూనే ఉన్నది. ఇప్పట్లో అది తగ్గే సూచన లేవీ కనిపించటంలేదు.

రాజారావు స్తంభాని కానుకుని కూర్చున్నాడు. అతనికి నిద్ర రావడం లేదు. నిజానికి పరాయి చోట్ల అతడికి ప్రాణాంతకంగా ఉంటుంది. అసలే కొత్త వూరు.... అర్ధరాత్రివేళ .... కటిక చీకటి.... పైనుంచి దారుణమైన వాన.... ఇన్నిటితో అతని మనసు కకావికలైంది. ఒకవేళ వర్షం తగ్గినా

# అసుర సంధ్య

తనకు తనవారి ఇల్లు తెలియదు. ఎవరినైనా వాకబుచేసి కనుక్కొని వెళ్లాలి. ఈ అర్ధరాత్రి వేళ తనకు ఎవరా సహాయం చేయగలరు ? ఇంతకు ముందు ఈ దేవాలయం లోపలి నుంచి ఎవరిదో దగ్గు వినిపించింది. ఇప్పు డిక్క డెవ్వరూ లేరు. అదేమి చిత్రమో !



కాల్గేట్‌తో నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం
కాకుండాకూడా కాపాడుకోండి!




ఎందుకంటే: ఒక్కసారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును. కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియ చేయనంతలా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది. ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమంతప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని పచేలనమైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లిపోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది. పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు ఇష్టపడతారు ఎందుకంటే చాల సేపు ఉండే దాని పిప్పరమెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి.

(మీకు పౌడరు కావాలంటే, ఈ లాభములన్నిటినీ మీరు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు...)

కాల్గేట్‌తో క్రమంతప్పకుండా పళ్లు తోముకొంటే
- నోటి దుర్వాసనను పోగొట్టును
- దంతక్షయమును నిరోధించును
- పళ్లను మెరుస్తూ తెల్లగా ఉంచును




మీరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ ఇతర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు


రాజారావు జేబులో నుంచి సిగరెట్టు పెట్టె తీశాడు. చివరి సిగరెట్టు ఒకటి మాత్రం మిగిలి ఉంది. మిగిలినవన్నీ అయిపోయాయి. అగ్గిపెట్టె లేదు. అది దోవలోనే అయిపోయింది. అతడు చింతతో ఒక్క క్షణం అలాగే కూర్చున్నాడు. తర్వాత అతని దృష్టి గూటిలో వెలుగుతున్న ప్రమిద మీద పడింది. విసురు గాలికి ఆపసోపాలు పడుతూ మంద మందంగా వెలుగుతున్న దది. బహుశా కొంతసేపటికి ఆరిపోతుందేమో !

అతడు చుట్టూ చూశాడు. ఎవ్వరూ లేరు. ఏ అలికిడీ లేదు. ఒక్క క్షణం ఆగి నెమ్మదిగా లేచి గూటి దగ్గరికి వెళ్లి సిగరెట్టు ముట్టించుకో బోయాడు. కాని అంతలోనే అది అతన్ని హతాశుణ్ణి చేసి, ఒక విసురుగాలి అలకు లొంగి ఆరి పోయింది.

అతడు 'ఉస్సు' రని నిట్టూరుస్తూ వెను దిరిగి ఆగిపోయాడు. తా నింతకు పూర్వం కూర్చున్న స్తంభానికి ఎదురుగా ఇప్పు డెవరో కూర్చుని ఉన్నారు. అతడు ముందుకు అడుగు వేస్తూనే 'ఎవరది ?' అన్నాడు. అటువైపు నుంచి కూడా అదే సమయంలో అదే ప్రశ్న వచ్చింది. ఆ మనిషి మోకాళ్లచుట్టూ గుడ్డ కప్పుకుని కూర్చుని ఉన్నాడు.

రాజారావు ముందుకు వచ్చి తన సంచి పక్కన కూర్చుని "నేనీ వూరికి కొత్తవాణ్ణి. ఇంతకుమును పెప్పుడూ ఇక్కడికి రాలేదు ..." అన్నాడు.

అవతలి వ్యక్తి 'ఓహో' అని మాత్రం అని వూరుకున్నాడు. ఇంకేమీ మాట్లాడలేదు. రాజారావుకు అత డిప్పుడు మరింత స్పష్టంగా కనిపిస్తున్నాడు. అతడు ముదుసలి.... అరవై ఏళ్ల వయస్సుండవచ్చు. అయినా దృఢకాయుడు. గడ్డమూ, మీసాలూ బాగా పెరిగి ఉన్నాయి. అతని కన్నులు చాలా చురుకుగా చూసే లక్షణం కలవి. అతడు ఒక్కసారి గడ్డం చేత్తో నిమురుకుని కప్పుకున్న గుడ్డను సరిగా సర్దుకున్నాడు.

తర్వాత కొద్దిసే పాగి అతడు "ఎవరి ఇంటికి వెళ్లాలి మీరు ?" అని ప్రశ్నించాడు. అతని కంఠస్వరం చిత్రంగా ఉంది. తుప్పు పట్టిన ఇనుప గొలుసులను కదిలించినట్టున్నది.

రాజారావు ఆ ప్రశ్న విని సర్దుకుని కూర్చుంటూ "రాఘవయ్య గారని .... వైద్యు డున్నాడే .... వారి ఇంటికి వెళ్లాలి...." అన్నాడు.

అది వింటూనే అవతలి వ్యక్తిలో విచిత్రమైన సంచలనం కనిపించింది. ఒక్క క్షణం ఆగి చిత్రమైన కంఠస్వరంతో 'మీకు తెలియదా?' అని అడిగాడు.

రాజారావుకు అర్థంకాలేదు. అర్థంకానట్టుగానే చూసి "ఏమిటి తెలియడం?" అని అడిగాడు.

ఆ వ్యక్తి మాట్లాడలేదు. రాజారావు వంక తీక్షణంగా చూస్తూ అలాగే కొద్దిక్షణాల సేపు నిశ్శబ్దంగా కూర్చున్నాడు.

రాజారావు మళ్లీ "ఏమిటి? చెప్పరేం?" అని అడిగాడు. అది విని అవతలి వ్యక్తి నెమ్మదిగా గొణుగుతున్నట్టు "మీకు తెలియదూ? ఆయన యిటీవలే చచ్చిపోయారు." అన్నాడు.

రాజారావు ఆశ్చర్యంతో తలఎత్తి "ఏమిటీ? చచ్చిపోయాడా ఆయన?" అతని గొంతు ఒణికింది. అవతలి వ్యక్తి ఒక్క క్షణం ఆగి "చచ్చిపోవడం కాదు,

ఆయన్ను ఎవరో చంపేశారు. దారుణంగా చంపేశారు అన్నాడు. రాజారావు మొహంలో విపరీతమైన ఆశ్చర్యం ప్రస్ఫుటమైంది ఆ వ్యక్తి, అతని ఆశ్చర్యం గమనించాడు

రాజారావు ఆందోళనతో కూడిన కంఠస్వరంతో "ఏమిటది? ఆయన్ను చంపేశారా? ఎవరు? ఎందుకు?" అని ప్రశ్నల వర్షం కురిపించాడు.

ఆ వ్యక్తి గంభీరంగా "అవును. ఆయనను హత్య చేశారు. అదీ పరమ దారుణంగా చేశారు. మీకు తెలిసే ఉంటుంది. ఆయన యీ ప్రాంతంలో ప్రసిద్ధి పొందిన వైద్యుడు. ఎక్కడెక్కడి నుంచో ఏవేవో మూలికలు సంపాయించి తెచ్చి వైద్యం చేస్తూ ఉండేవాడు. ఆ హస్తవాసి ఎటువంటిదోగాని ఎటువంటి మొండి రోగమైనా ఆయన పేరు వినబడితే ఆమడ దూరం పారిపోయేది ఆయన ఒక్కొక్కప్పుడు తనకు కావలసిన మూలికలకోసం చీకటి రాత్రులలో ఎంతెంతో దూరం జనసంచారం లేనిచోట్ల నడిచిపోయేవాడు. మొన్ననూ అలాగే వెళ్ళాడు అలా వెళ్ళిన వాడు తిరిగిరాలేదు. దానితో అందరికీ ఆదుర్దా కలిగి, వెదికితే ఇక్కడికి మూడు మైళ్ళ దూరంలో ఎవరూ, ఎన్నడూ వెళ్ళని ఒక చోట చచ్చి పడి ఉన్నాడు ఎవరో ఆయన కొడవలితోనే ఆయన కంఠం తెగనరికి చంపేశారు. శవమూ, దాని పక్కన కొడవలీ కనిపించాయి. ఆయన ప్రాణాలు ఒదిలేటప్పుడు చేతిలో పచ్చని కొమ్మలు కొన్ని ఉన్నాయి. ఆ చేతులలాగే బిగుసుకు పోయి ఉన్నాయి. అని చెప్పాడు

రాజారావు అంతావిని ప్రమాన్పడిపోయాడు. అది చూసి ఆ వ్యక్తి "నిజమే! ఎవరికైనా అటువంటి మంచి మనిషి పోయాడని విన్నప్పుడు బాధ కలుగుతుంది అందునా యిది దారుణమైన హత్యకావడం మరింత విచిత్రం.. ఇంతవరకూ ఆ వ్యవహారం ఆనుపానులు ఏదీ లేదు పోలీసులు వచ్చి పంచాయతీ జరిపి కేసు నమోదు చేసుకుని వెళ్ళారు. కానీ నాకు నమ్మకంలేదు. ఆ హంతకుడు దొరుకుతాడని నాకు ఏకోశానా ఆశలేదు. ఎందుకంటే హత్య జరిగిన చోట గాని ఆ ప్రాంతాలలోగానీ ఏ విధమైన గుర్తులూ లేవు....." అన్నాడు.

బయట వర్షం తగ్గలేదు. సరిగదా, మరింత విజృంభించింది. కొద్ది క్షణాల సేపు ఆ యిద్దరి మధ్యా నిశ్శబ్దం రాజ్యం చేసింది. చివరకు రాజారావు నూతిలో నుంచి మాట్లాడుతున్నట్లు "అయితే ఆ దారుణం ఎవరు చేసి ఉంటారో వూహించలేమా?" అన్నాడు

ఆ వ్యక్తి "అంటే" అని అడిగాడు.

రాజారావు "అంటే ఏంలేదు ఎవరైనా ఆయన మీద పగ తీర్చుకునేందుకుకో లేకపోతే ఆయనను చంపినదువల్ల ఏదైనా లాభం కలిగేదనో అటువంటి పని చేసి ఉంటారు. ఇప్పుడల్లా అనుమానించ తగిన వారెవరూ లేరా?" అని అడిగాడు.

ఆ వ్యక్తి కొద్దిసేపాగి మందహాసం చేశాడు. "అవును.... అటువంటి అనుమానం గావడం సహజమే. కాని యిక్కడ అందుకు లక్ష్యే ఆస్కారం లేదు. ఆయన మీద పగబట్టిన వారెవరూ లేరు. కాకపోతే పడని వాళ్ళుండటంలో ఆశ్చర్యం లేదు. మనలో ఎవరూ అజాత శత్రువులు కారుగదా! ఆయనకూ మనలాగే హితులూ, పడని వారూ ఉన్నారు. అయితే యింత దారుణంగా పగ తీర్చుకోవలసిన అవసరం ఆయన పరమ విరోధులకు కూడా ఉండదని నా ఉద్దేశ్యం....ఉదాహరణకు యీ వూరి మునసబుగారున్నారు. ఒకప్పుడు ఇద్దరూ అతి సన్నిహితులు. అయినా సంవత్సరం క్రిందట వారిద్దరికీ చెడింది మాటా మాటా పెరిగింది. ఒకరితో ఒకరు మాట్లాడుకోవడం మానేశారు. ఈ హత్య తర్వాత మునసబుగారు ఎంతో ఆందోళన పడి వారి యింటికి వెళ్ళి దగ్గరి బంధువులకన్నా ఎక్కువగా సహాయం చేశాడు......"

రాజారావునెమ్మదిగా తనలో తాను గొణుక్కున్నట్టు "ఏమో! ఎవరూ అనుమాన పడకుండా ఉండేందుకు, నలుగురిలో అలా నటిస్తున్నాడేమో!" అన్నాడు. ఆ వ్యక్తి వినిపించుకున్నట్టు లేదు. మళ్ళీ "ఇక ఆయన మరణంతో లాభంపొందే వారున్నారా అంటే — ఏమో చెప్పలేము. అటువంటి మహత్తర హస్తవాసి కలిగిన వైద్యుణ్ని చంపుకుంటే ఒరిగేదేమీ లేదు.. ఇక వారికి 'నా' అన్న వారెవరూ దగ్గరలో ఉన్నట్టు లేదు...ఆయనకు ఒక చెల్లెలున్నట్లు ఆమె అన్నగారి మాట వినక బాంధవ్యం కూడా ఒదులుకుని తనదారిన పోయినట్టు విన్నాను. వారికీ వీరికీ చాలా సంవత్సరాలనుంచీ రాకరాకపోలు కూడా లేవుట....." అని చెప్పాడు

వర్షం తగ్గింది చూరు చినుకులు మాత్రం పై నుంచి బొట్లు బొట్లుగా యింకా పడుతూనే ఉన్నాయి. ఆ యిద్దరూ వ్యక్తులూ నిశ్శబ్దంగా కూర్చున్నారు. రాజారావు చేతిలోని సిగరెట్టు నలిపి విసిరి దూరంగా పారేశాడు. కొన్ని నిముషాల తర్వాత అతడెంతో వ్యథతో నిట్టూర్చి "అయ్యో ఎంత పని జరిగి పోయింది!" అనుకున్నాడు

ఆ వ్యక్తి "అవును. చాలా దారుణమైన విషయమే జరిగిపోయింది. అన్నట్టు యింతవరకూ అడగుదామనుకుంటూనే మరిచిపోయాను. మీరెవరో చెప్పారు కారు." అన్నాడు.

రాజారావు నడుం వాలుస్తూ "నే నాయన మేనల్లుణ్ని.....అంటే యిందాక మీరు చెప్పారే... ఆమెకు ఒక్కగానొక్క, కొడుకును....." అని చెప్పాడు.

ఈసారి ఆశ్చర్యంపోవడం అవతలి వ్యక్తి వంతు అయింది. అతడు కొన్ని నిముషాలాగి "వర్షం తగ్గి పోయిందికదా! వారి యిల్లు చూపిస్తాను..వస్తారా?" అని అడిగాడు

రాజారావు మారుపలకలేదు. అతడప్పటికే గాఢమైన మనస్తాపంలో మునిగిపోయాడు.

* * *

అతనికి మెలకువ వచ్చి కళ్ళు తెరవగానే ఎదురుగా ఆ వృద్ధుడు కనిపించాడు. అతడు తనవంకకే చూస్తూ ఉండటం కూడా అతడు గమనించాడు. తర్వాత ఆవులిస్తూ గడియారం చూసు కున్నాడు. అయిదు గంటలయింది.

ఆలయం ఆవరణలో బాగా నీళ్ళు నిలిచి ఉన్నాయి. రాత్రి అంత దారుణమైన వర్షం పడిందన్న మాటు! పక్షులన్నీ రెక్కలు టప టప కొట్టుకుంటూ హడావిడిగా ఆహార సంపాదనలో బయలుదేరి పోతున్నాయి.


రాజారావు సంచి చేతిలోకి తీసుకుని వృద్ధుడి వంక చూశాడు. అతడు లేచి "వస్తారా? వారి ఇల్లు చూపిస్తాను...." అన్నాడు

రాజారావు మెట్లు దిగుతూ జాలిగా "నేను గంపెడాశతో యిక్కడికి బయలుదేరి వచ్చాను. మామయ్యను చూసి 'గతమంతా మరచి పొమ్మని ఎన్నెన్నో చెప్పాలనుకున్నాను. నిజానికి మామధ్య పాత మనస్పర్థలకు కారణమైన మా అమ్మ ఎలాగా పోనే పోయింది 'ఇక అనవసరమైన పట్టుదలలూ, భేషజాలూ ఎందుకు? జరిగి పోయిందేమో జరిగి పోయింది....' అని ప్రాథేయ పడుదామనుకున్నాను. మామయ్యను నేనెప్పుడూ చూడక పోయినా మా అమ్మ అప్పుడప్పుడు చెప్పినదాన్ని బట్టి ఆయన ఆమె విషయంలో పైకి అలా కఠినంగా యిష్టం లేనట్టు ఉండేవాడే తప్ప లోలోపల మాపట్ల ప్రేమాభిమానాలతో ఉండేవాడని కూడా నాకు తోచింది. అందువల్లనే యిప్పుడూ ఆయనను చూడకపోయినా యీ వూరెప్పుడు రాకపోయినా, నాకాయనపట్ల అభిమానం ఉండేది. సరే..., యిక ఎలాగూ దాటే పోయాడు...అత్తయ్యనూ, వరలక్ష్మిని అయినా చూసి పలకరించి యీ దీనావస్థలో నాది ఆదుకోకపోతే ఎలా?" అన్నాడు

చల్లని గాలి విసురుగా వీస్తున్నది. సూర్యబింబం ఉదయిస్తున్నది. ఎర్రని ఉల్లిపొర వంటి వస్త్రం నడుమ తలలో దాచి ఉంచబడిన పెద్ద వజ్రం వలె సూర్య బింబం జాజ్జ్వల్యమైన మేఘ సమూహంలో ఉదయిస్తున్నది. పలుచని కాంతులు ప్రాగ్దిశనంతటినీ ఎర్రగా స్ఫురింపచేస్తున్నాయి. గత రాత్రి దారుణ







A 64 278 R TEL EVEREST


# అసురసంధ్య

వర్షానికి తడిసి పొడైపోయిన తమ గూళ్లలోనే ఉండి శకుంత సంతానం రొదచేస్తున్నది.

వీధి మలుపులో ఒక వ్యక్తి ఎదురై వారిద్దరినీ ఎగాదిగా చూశాడు. రాజారావు వెంట ఉన్న వృద్ధుడా వ్యక్తికి నమస్కరించాడు. ఆయన ఆజానుబాహువు. చేతిలో కఱ్ఱ ఉంది. కళ్లలో ఎఱ్ఱని జీరలు మనిషిలోని కాఠిన్యాన్ని చెప్పక చెబుతున్నాయి. ఆయన వృద్ధుణ్ని కళ్ళతో పలకరించాడు. కళ్ళతోనే ప్రశ్నలు వేశాడు. వృద్ధుడు రాజారావును చూపించి "రాఘవయ్యగారి మేనల్లుడు వీరు ...నిన్న రాత్రి ఆలయంలో వర్షంలో చిక్కుబడిపోయారు. ఇల్లు చూపించేందుకు తీసుకువెడుతున్నాను ..." అన్నాడు. తర్వాత రాజారావు వంక తిరిగి అతడు "వీరు ఈ వూరి మునసబుగారు......" అని పరిచయం చేశాడు.

రాజారావు ఏమీ మాట్లాడలేదు. మునసబు ఒకఒక్కసారి గొంతు సర్దుకుని "మిమ్మల్ని గురించీ, మీ అమ్మగారిని గురించీ రాఘవయ్య అప్పుడప్పుడు మాతో చెబుతూ ఉండేవాడు. "పాత మనస్పర్ధలు యింకా ఎందుకు? చక్కగా కలిసి మెలిసి ఉండరాదా? అని నేను కొన్ని సార్లన్నాను కూడా అయినా ఆయన కూడా మహా పట్టుదల మనిషి మనసు అనుకోవాలేగాని బ్రహ్మదేవుడు దిగి వచ్చినా తన పట్టుదల మార్చుకునే వాడు కాదు నిజానికి నాకూ ఆయనకూ యిటీవల అట్టే స్నేహం లేదు ఒక విషయంలో తగవు వచ్చి ఆయన నాతో పల్లెత్తి మాటాడకుండా భీష్మించుకుపోయాడు. అయితే అటువంటి మనుషులతో వ్యవహరించడం నాకు బాగా తెలుసుననుకోండి. ......ఏది ఏమైనా ఆయన మంచి వైద్యుడు.. అటువంటి వైద్యుణ్ని పోగొట్టుకుని వూరునష్ట పడిందనే చెప్పాలి. అంతే గాకుండా అది భయంకరమైన హత్యకావడం వల్ల వూళ్లో అందరికీ హడలుగా ఉంది రాత్రిళ్లు బయటికి రావడానికీ, పొలం పనులకు పోవడానికీ జనానికి భయంగా ఉంది. తోడు లేకుండా ఎవరూ ఎటూ కదలటం లేదు.. ..." అంటూ ఆగి "అన్ని సంగతులూ మిమ్మల్ని నిలబెట్టి మాట్లాడివేశాను. రండి....వారి యింటికి పోదాం మిమ్మల్ని అక్కడ విడచి నా పని మీద నేను పోతాను" అంటూ వెనుదిరిగాడు.

రాజారావు పరిశీలనగా చూశాడు 'మునసబు తొణుకూ బెణుకూ లేకుండా మాట్లాడ గలమనిషి' అని అనిపించింది. అతడు నిట్టూర్చాడు.

వారు ఒక యింటి ముందు ఆగారు. అది ఒక పెద్ద పెంకుటిల్లు. వాకిట్లో ఆవరణ ఉంది. ఒక వైపు చుట్టు పాక ఒకటి ఉంది.

మునసబు " ఒక్క క్షణం ఉండండి. నేను వెళ్ళి ముందు చెప్పి వస్తాను." అని వీరిద్దరినీ ఆవరణలో నిలబెట్టి "సుభద్రమ్మా" అని పిలుస్తూ లోపలికి వెళ్ళాడు.

రాజారావు చిత్రమైన అనుభూతిని పొందుతున్నాడు. ఎన్నో ఏళ్ల తర్వాత రక్త సంబంధీకులను కలుసుకుంటున్న ఆనందం అతనిలో కలిగి మ

47 వ పేజీ చూడండి

# అమరసంధ్య

24 వ పేజీ తరువాయి

మొను కుంగిపోయింది. తల్లి జ్ఞాపకం వచ్చి అతని కళ్ళు చెమర్చాయి.

ఆ యింటి పాలేరు వచ్చి వారి ప్రక్కన నిల బడ్డాడు అతడు నడివయసువాడు, దృఢకాయుడు, రాజారావు వెంటవున్న వృద్ధుడతన్ని పలుకరించి రాజారావును చూపిస్తూ "వీరు మీ అయ్యగారికి మేనల్లుడు, రాత్రి వచ్చారు అన్నాడు.

పాలేరు సంబరపడి రాజారావుకు నమస్క రించి అంతలోనే కళ్ళ నీళ్ళు పెట్టుకుని "సూడండి బాబూ! ధర్మరాజులాంటి అయ్యగార్ని పొట్టన బెట్టుకున్నారు. దుర్మార్గులు ....కళ్లలో మెదలు తావుండాడు మా బాబుగారు. ఎవరొచ్చినా నవ్వుతా పలుకరించేవారు ..అదుగో ఆ సుట్టుపాక సూసి నప్పుడల్లా గుర్తుకొస్తది.....ఆయన అక్కడే కూకుని మందులకోసం వచ్చిన మడుసులతో నవ్వుతా, దయగా మాట్లాడుతా ఉండేవాడు... అట్టాటి మారాజుని అన్యాయంగా సంపేసినారు.." అన్నాడు. అతని గొంతు రుద్ధమయింది రాజారావు అతన్ని పరిశీలనగా చూశాడు.

ఇంతలో మునసబు పంచలోకి వచ్చి పిలిచాడు. వృద్ధుడూ రాజారావు నెమ్మదిగా మెట్లెక్కి లోపలికి వెళ్లి ముందు హాలులో నిలబడ్డారు. ఎడమవైపు గది చీకటిగా ఉంది. మునసబు ఆ గది గుమ్మం ముందు నిలబడి "అమ్మా! సుభద్రమ్మా! ఇదుగో నేను చెప్పాను కదూ! మీ అల్లుడొచ్చాడు..." అన్నాడు.

లోపలి నుంచి హీనమైన కంఠస్వరం విని పించింది. ఇంటి యజమానురాలు లోపల కూర్చుని వుండి ఏమంటున్నదో స్పష్టంగా వినరాలేదు. మున సబు మాత్రం తాను అంతవరకూ ఆమెతో ఆ విష యమే మాట్లాడుతున్నాడు కాబోలు, కాస్త గట్టిగా "ఎవళ్ళి, అదే మాటా? నేనేమని చెప్పాను.?...ఎంత కాదన్నా ఆయనకు చెల్లెలూ, మేనల్లుడూ....ఏ పిచ్చి గాని కావలసినవారు కావలసినవారే. నేనయినా మరొకరయినా యిబ్బందులలో ఆదుకోవలసిన వారమే గాని దగ్గర బంధువులం కాగలమా?" అంటూ రాజారావు వంక తిరిగి అతని భుజం మీద చెయ్యివేసి "ఆవదలో ఉన్న వారి మాటలు మనకు కష్టం కలిగించినప్పటికీ పట్టించుకోకూడదు. ఆమెక్క డినట్లు అభిమానం లేదనుకోకు, దెబ్బతిని ఉన్నందువలు వల్ల సహజంగా పొంగివచ్చే ఉద్రేకం అది. అంతకంటె మరేమీ లేదు పద లోపలికి వెళ్లి పలకరించు..." అన్నాడు.

రాజారావు గుమ్మం దాటి లోపలికి అడుగు పెట్టి, ఎప్పుడో పల్లె బంధుత్వం, మమత, ఆప్యాయత పొంగి కంఠస్వరం సాగక పోతూ ఉండగా, కన్నులు నీళ్ళతో నిండుతూ ఉండగా "అత్తయ్యా" అని పలుకరించాడు.

(ఇంకా వుంది)


భారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి


కేశవర్ధని
వాడి నల్లని, నిడుపు వెంట్రుకలను
పెంచుకోండి






కేశవర్ధని ప్రొడక్ట్స్,
జైల్ రోడ్, కోయంబత్తూరు-1.

తూర్పు గోదావరి, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు :
మెస్సర్స్ ఓమ్ ఏజన్సీస్, 45, మహాత్మా గాంధీ రోడ్, సికిందరాబాద్.



''కడుపు నొప్పా, మిత్రమా, మీ అమ్మని నీకు బయోసాల్ ఇమ్మని అడుగు, అది పిల్లలను ఆరోగ్యవంతముగాను, ఆహ్లాదకరముగాను వుంచును.''




బయో-సాల్
(గ్రైప్ మిక్చర్)

జె. అండ్ జె. డిషేన్
హైదరాబాద్ దక్కన్

మిమ్మల్ని గురించి అమ్మచాలా వాకబు చేస్తూ ఉండేది. నీకు తెలీదు వరం అమ్మ మనసు ! మావయ్య ఆమెను ఇంటి నుంచి గెంటివేసినా ఆయన మీద గౌరవం గానీ, ఆత్మీయత గానీ అమ్మకి ఏమాత్రం తగ్గలేదు. పైపెచ్చు ఇరవై నాలుగ్గంటలూ మావయ్యనే తలుస్తూ ఉండేది. ఆయన గుణ గణాలను పొగుడుతూండేది. ఎందుచేతనంటావ్ ?'' అడిగేడు.

ఆ పిల్ల కుర్చీలో పొందికగా కూర్చుని వింటుందే గానీ నోరు విప్పి ఒక్క మాటైనా అనలేదు. నేల మీద చూపు నిలిపింది. రాజారావు కాఫీ తాగడం ఆపి మళ్ళా అడిగేడు.

''చెప్పు వరం ! అమ్మకి మావయ్య మీద అంత భక్తి భావం ఎందుకుండాలిట ?''

''నాకు తెలీదు'' అన్నది బెరుగ్గా.

''కాదు. నీ కెవరూ చెప్పలేదు. కదూ ?— మా అమ్మ చేసింది తప్పే అవుగాక, మావయ్య రక్త సంబంధాన్ని త్రోసిపుచ్చి అమ్మ మెడపట్టి గెంటి, ఆమె మొహం ముందే తలుపు మూసినా..'' రాజారావు కంఠం వణికింది. అతనికి అమ్మ అనుభవించిన నిరాదరణ జ్ఞాపకం రావడంతో కళ్ళు చెమ్మగిల్లాయి. కాఫీ కప్పు కింద పెట్టి గోడవైపు తిరిగి కళ్ళొత్తుకున్నాడు.

వరలక్ష్మికి అతని మీద జాలి కలిగింది.

''బావా !'' అప్రయత్నంగా అనేసింది.

రాజారావు గొంతుకలో గుండె నిలిచినట్టయింది. అతనిప్పుడు ఆనందంలో నిలువునా మునిగి పోయేడు. తత్తరపాటుతో అన్నాడు—

''తెలుసు వరం ! తెలుసు. ఈ పిలుపు చాలు, ఈ ఆదరణ చాలు. నేను మళ్ళా మనిషినౌతాను. వెయ్యి ఏనుగుల బలం వస్తుంది నాకు. ఈ పిలుపు కోసమే ఇంత దూరం వచ్చేను. నువ్వలా హృదయపూర్వకంగా నన్ను 'బావా' అని పిలుస్తే చాలు, నా నీడలు గుర్తుండవు, నా బాధలు గతానికి ఆహుతై పోతాయి వరం !''

అతనిలో కలిగిన ఈ మార్పుకి ఆ పిల్ల ఆశ్చర్య పోయింది. తర్వాత సిగ్గుపడింది.

''నాలుగేళ్ళ క్రితం మీరు చిలకలపూడి తిరణాల కొచ్చేరు. అక్కడ అమ్మ మిమ్మల్ని చూచిందట. మీరామెను పలుకరించలేదు. పలుకరించి అమ్మ అవమానం చెందింది. అయితేనేం— లక్ష్మీదేవి లాటి నీ రూపం అమ్మని ఆకర్షించింది. అప్పట్నుంచీ నీ గురించే ఎక్కువగా చెప్పేది అమ్మ— 'వరం అప్సరసలాటి పిల్ల నాయనా—' అని. ఆ నాడు మా అమ్మని గుర్తుపట్టి, చాటుగా వచ్చి ఆమె చేతిలో ప్రసాదం పెట్టావుట నువ్వు గుర్తున్నదా ?'' అడిగేడు.

వరలక్ష్మి తలూపింది.

''అందుకే అన్నది— వెన్నలాటి మనసుట నీది. ప్రేమని దాచుకోలేక నిన్ను చేతుల్లోకి తీసుకుని హృదయానికి హత్తుకున్నదిట. అప్పటి మా అమ్మ వాత్సల్యం గానీ, ఆవిడ కళ్ళల్లో నిలిచిన నీటిని గానీ జ్ఞాపకం పెట్టుకున్నావా వరం ? చెప్పు నాకు'' అన్నాడు గాద్గదికంగా.

ఆ మాటతో వరలక్ష్మి చలించి పోయింది.

''నిజం వరం ! అమ్మ గుర్తుకొస్తే నే నెందుకో పసివాడినై పోతాను. పరిసరాలు మరిచి గట్టిగా ఏడవాలనిపిస్తుంది. దీన్ని హృదయ దౌర్బల్యమనూ, పసితనమనూ, ఏమైనా అను ఆమె నన్నొదిలి వెళ్ళినా, ఆమె నాకు దూరం కాలేదు. కాదు. ఆమె స్మృతులు నన్ను విడిచి పెట్టవు వరలక్ష్మీ.''



వరలక్ష్మికి ఏడు పొచ్చేట్టుంది. అందికే, కాఫీ కప్పు తీసుకుని వెళ్ళబోయింది—

''ఆగు వరం ! నీ మనసు నొప్పిస్తే క్షమించి మరీ వెళ్ళు.'' అన్నాడు రాజారావు.

''లేదు.'' అనేసి గబగబా వెళ్ళిపోయింది వరలక్ష్మి.

రాజారావు బట్టలు మార్చుకున్నాడు. చెప్పులు వేసుకుని బయటకు రాబోయాడు. అత్తయ్య కనిపించడంతో ఆగి, ఆమె దగ్గరిగా వెళ్ళి కూర్చున్నాడు. ఆవిడెంత సేపటికీ మాటాడింది కాదు. తనే కల్పించుకున్నాడు.

''మావయ్యకి ఈ వూళ్ళో మంచి పేరున్నదని విన్నాను. ఆయున్నందరూ అభిమానించే వారని విన్నాను.''

''అయినా దుర్మార్గులెవరో కడుపున పెట్టుకున్నారు. అందర్నీ ఆయిన నమ్మేవారు. మనసు విప్పి మాటాడే వారు. చివరికి.... మా పాలిట రాక్షసులెవరో.... పొంపతీశారు బాబూ !'' అన్నదావిడ ఏడుస్తూ.

రాజారావు మరేమీ మాటాడలేదు.

''దేవుడనే వాడుంటే ధర్మరాజు లాటి మనిషిని పొట్టను పెట్టుకున్న దుర్మార్గులు సుఖపడలేరు. అతి నికృష్టమైన చావు చస్తారు.'' అన్నది కసిగా.

''ఒక్కటి అడుగుతాను నిజం చెప్తావా అత్తయ్యా !''

ఆమె ఏమిటన్నట్టు చూసింది. ఆమె మొహంలో బాధ కనిపిస్తోంది. కళ్ళు ఎర్రబారి ఉన్నాయి. కన్నీటి చారలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆవిడ మూర్తీభవించిన శోకంలా ఉన్నది. రాజారావు తలొంచుకుని అడిగేడు.

''సందర్భం తెలిసిగూడా ఇలాటి ప్రశ్న అడగడం అన్యాయమే ! కానీ— మనసుండబట్టక అడుగుతున్నాను. అమ్మ బ్రతికుండగా నేనీ వూరొచ్చి ఉంటే, నన్ను మీలో ఒకడ్నిగా చేసుకోమని అడుగుతే— నువ్వు ఒప్పుకునేదానివేనా ? తప్పుచేసిందనుకుంటున్న అమ్మని క్షమించగలిగేదానివేనా ? చెప్పత్తయ్యా !''

ఆమె తన మొహాన్ని అవతలవైపు తిప్పుకున్నది.

''మావయ్యని ఈ ప్రశ్న అడగటానికే, నేనీ వూరొస్తే. మీ దృష్టిలో తప్పుచేసిన అమ్మలేదు. నన్ను ఒంటరిని చేసి వెళ్ళింది. నన్ను ఆదరించగలవా మావయ్యా అని అడగటానికొచ్చేను. ఈ దారుణం విన్నాను. నిలువునా కూలిపోయాను. మీకు తెలీదు— అమ్మ నాకెన్నో చెప్పింది. నాలో మావయ్య మీద గౌరవభావాన్ని పెంపిందే కాని ఆయన పట్ల మరిచిపోలేని కక్షనిగానీ, పగని గానీ నేర్పలేదు. ఇప్పుడు చెప్పండి. అమ్మ దేవత కాదూ ! మీరా విడ్ని క్షమించి ఉండేవారేనా ? చెప్పండి ?'' రెట్టించి అడిగేడు మళ్ళా.

ఆవిడ ఘొల్లున ఏడ్చేసింది.

''తెలుసునాకు. మావయ్యకీ, నీకూ అమ్మమీద వాత్సల్యం చచ్చిపోలేదు. కానీ — సంఘం. అది మిమ్మల్ని ఒత్తిడి చేసింది. భయపెట్టింది. బలవంతాన మిమ్మల్ని వేరుచేసింది. ఇదే నా బాధ. గుండెల్లో దాచుకున్న ఈ బడబాగ్నిని మావయ్యతో చెబుదామనుకుని వచ్చేను. కానీ—'' అతను వెక్కి వెక్కి ఏడ్వడం ప్రారంభించాడు.

సుభద్రమ్మ గోడకి చేరగిల పోయింది.




# అసురసంధ్య

కొంత సేపటికి రాజారావు లేచి నిలబడ్డాడు. గుప్పెట బిగించేడు.

"నాకు స్వర్గ నరకాలపైన నమ్మకం లేద త్తయ్యా! నేరం చేసిన మనిషి శిక్ష నిక్కడే అనుభవిస్తాడు. ఇది మాత్రం నిజం." అన్నాడు గంభీరంగా. తర్వాత నెమ్మదిగా అడుగులేసుకుంటూ బయటకు నడిచేడు.

ఇల్లు దాటిన తర్వాత సిగరెట్టు ముట్టించేడు. అతని మనసంతా గందరగోళంగా, సాలెగూడులా తయారయ్యింది. ఎన్నో ఆలోచనలు, అతని మస్తిష్కంలో మెదులుతున్నాయి. అవుతే ఒక్కదానికీ సరైన రూప మేర్పడటంలేదు.

అప్రయత్నంగా అతని అడుగులు దేవాలయం వైపు దారితీసాయి. మునసబు ఇల్లు దగ్గర పడింది. ఆయన ఇంటి అరుగుమీద నిలబడి మరెవరో మనుష్యులతో ఏదో విషయమై చేతులు తిప్పుకుంటూ ఉపన్యసిస్తున్నారు. శ్రోతలు కడు జాగ్రత్తగా వింటున్నారు. ఆయన, కొన్ని ముక్కలు సర్వ జనానికి, వీధి చివరివరకూ వినపడేలా— మరికొన్ని (ముఖ్యమైనవి కాబోలు) మెల్లిగా చెవిలో రహస్యం చెబుతున్నట్టుగానూ ఉన్నాయి. మునసబుని రాజారావు చూసిన వేళా విశేష మేమిటో గానీ అతనికి మునసబుపట్ల సదభిప్రాయం కలగటంలేదు.

మావయ్యకీ మునసబుకీ ఆ మధ్య 'మాటల్లేవని' తాత చెప్పేడు. అతని ఆకారానికి తోడు తాత అతని గురించి చెప్పిన ఈ విషయం తోడై— మునసబంటే కొంత అయిష్టత కలిగించింది.

రాజారావు మునసబునీ, అతని తాలూకు వంది మాగతుల్నీ చూసి గూడా చూడనట్టు తలొంచుకు నడక వేగం పెంచాడు. కానీ— మునసబే రాజారావుని పరామర్శించడంతో రాజారావు ఆగిపోక తప్పింది కాదు.

"ఏం బాబూ అంతా సవ్యంగా ఉన్నట్టేనా ?"

ఈ రకమైన పరామర్శలో రాజారావుకి కొంత అవహేళన స్ఫురించిన మాట నిజం. అతను ముభావంగా నవ్వి వూరుకున్నాడు.

"మొదట్లో చిటపట లాడినా సుభద్రమ్మ మంచి మనిషి. ఎంతైనా మేనల్లుడివాయె. తెగించి కాదనడానికి ఆమేది ఆడమనిషా మరోటా ? రెండు రోజులు గడుస్తే అన్నీ చక్కబడతాయి. నువ్వేం ఖంగారు పడకు. అన్నట్టు నువ్వెక్కడ పని చేస్తున్నట్టు చెప్పావూ ?"

"ఇంతకు మునుపు నేనేం చెప్పలేదు గానీ ఇప్పుడు చెప్పవలసిన అవసర ముంటె అడగండి. చెబుతాను." అన్నాడు నిష్ఠూరంగా.

"మునసబు గలగలా నవ్వేశాడు.

"అసాధ్యుడివే ! మరేమిటో అనుకున్నాను." అన్నాడు మునసబు వొచ్చే నవ్వుని ఆపుకుంటో.

"కానీ, మీ గురించి నే నింకా ఓ నిర్ణయానికి రాలే దింకా."

"నీబోటివాడి కది బ్రహ్మవిద్యటయ్యా !" మళ్ళా నవ్వేస్తూ అన్నాడు.

"ఆలస్యమైనా మంచిమాటన్నారు."

దీంతో మునసబు అభిమానం కొంచెం దెబ్బతిన్నట్టయింది. రాజారావులాటి వాగుడుపిట్టతో తను మాటలు పెంచుకోడం, అందునా అంత మంది ముందు మంచిది కాదనుకుని, వరస మార్చి అన్నాడు—

"ఈ ఖబుర్లకేముచ్చె గానీ—వెళ్ళిరా. అవతల నువ్వేదో పని తొందర్లో ఉన్నట్టున్నావు."

"వీలు చిక్కినప్పుడు మరోమాటు కలుస్తాను. అప్పుడు తీరుబాటు చూసుకుని మాటాడుకో వచ్చు. సెలవు మరి." అని చెప్పేసి కాలుతున్న సిగరెట్టుని నేలమీద వేసి చెప్పుతో తొక్కి మరీ కదిలాడు రాజారావు. పది అడుగులు వేసిన తర్వాత మునసబు పార్టీ తాలూకు నవ్వులు వినిపించాయి గానీ—వాటిని పట్టించుకోలేదు రాజారావు. ఆలయం వేపు వేగంగా నడవడం ప్రారంభించేడు.

ఆలయం చేరుకునే వేళకి తాత మంటపం మీద కూర్చుని ఏదో పుస్తక పఠనంలో మునిగిపోయి ఉన్నాడు. రాజారావు రాకని కూడా గమనించలే దతను. రాజారావు చెప్పులు విడిచి మెల్లిగా వొచ్చి తాతక్కాస్త దగ్గర్లో కూర్చున్నాడు. అప్పటిగ్గాని పుస్తకంనించి మూపు మార్చలే దాయన. రాజారావుని చూచి పుస్తకం మూస్తో—

"గీత చదువుతున్నాను" అన్నాడు.

"అవుతే మిమ్మల్ని కలిసికోటాని కిది వేళకాదు గాబోలు" అన్నాడు రాజారావు మెల్లిగా నవ్వుతో.

"అని కాదు" ముక్తసరిగా జవాబిచ్చేడు తాత.

రాజారావు సిగరెట్టు పాకెట్టు తీసి సిగరెట్టు ముట్టించుకుని నెంపాదిగా పొగ వదులుతూ ఏదో చెప్పబోయాడు గానీ మధ్యలో తాత గొంతు అడ్డు పడ్డది.

"ఆలయ ప్రాంగణంలో సిగరెట్టు నిషేధం కదా ?"

"కానీ నా కది వర్తించదు. అంతమాత్రంచాత దేవుడిమీద నాకు నిర్లక్ష్యమని చెప్పను. నేను సిగరెట్టు కాలుస్తున్నది అలంకార నిమిత్తం కానేకా దసలు."

"దేవుణ్ని నిర్లక్ష్యం చేయడం చేయకపోవడమనేది వేరే విషయం. సిగరెట్లు కాల్చడ మనేది ఆరోగ్యానికి మంచిది కాదన్న ఉద్దేశ్యంతో, అతిగా కాల్చడమనే జాడ్యానికి దేవుడి పేరుమీదా, దయ్యం పేరుమీదా మన పెద్దలు కొన్ని నిబంధనలు చేశారని నా ఉద్దేశ్యం" అన్నాడు తాత.

"సరి సరి. మీ రిప్పుడు సిగరెట్లపైన ఉపన్యాస మిచ్చేలా ఉన్నారు. ఆ విషయాన్ని కొంచెం అవతలకు నెట్టి నన్ను దక్షించండి."

ఇద్దరూ కలిసి కట్టుగా నవ్వేశారు.

"గమనించలేదు గానీ, నీకూ మాటలొచ్చు" అన్నాడు తాత.

"సరిగ్గా ఇలాగే అన్నారు మునసబు."

"ఆయన తెలివైన మనిషి."

"నా కది తెలీదు. కానీ, మీనుంచి తెలుసుకోవాలని ఉంది. నిజం చెప్తారా తాతా."

తాత రాజారావు వైపు ఏమిటన్నట్టు చూశాడు. రాజారావు సిగరెట్టుని గట్టిగా ఒక దమ్ము పీల్చి, అందంగా పొగ ఊదుతూ అడిగేడు—

52 వ పేజీ చూడండి

"మునసబుగారి గురించి నాకు చాలా వివరాలు కావాలి."

"ఏమిటో."

"మావయ్యకీ ఆయనకీ కొన్నాళ్ల క్రితం మాటల్లేవని చెప్పేరు."

"అవును. చెప్పాను."

"ఆ మనస్పర్థలు దేనిమూలకంగా వొచ్చాయో చెబుతే సంతోషిస్తాను."

"దేనికైనా ప్రయోజన ముండాలి కదా నాయనా ?"

రాజారావు తాత దగ్గరిగా జరిగేడు.

"ఈ వూళ్లో అడుగుపెట్టిన మరు క్షణం ఇదే ఆలయంలో దేవుడులా మీరు కలిశారు నేను వయస్సులో చిన్నవాడినే కావచ్చు. నా ఆలోచనలు మీకు నవ్వు కలిగించనూ వొచ్చు. వొప్పుకుంటాను. మునసబుగారికీ, మావయ్యకీ మధ్య ఎలాంటి సంబంధమున్నదో తెలుసుకోడం మరొకప్పుడైతే నాలాటి వాడికి నిష్ప్రయోజనమూ, అనవసరమే కావచ్చు. కానీ, ఇక్కడ పరిస్థితి వేరు మావయ్య హత్య చేయబడ్డారు."

తాత ముసిముసిగా నవ్వడం ప్రారంభించేడు

"అంత వూహించలేని చవటను కాదు నాయనా? నువ్వనట్టు నీ ఆలోచన నీ పసితనాన్నే ఎత్తి చూపి

# అసురసంధ్య

16 వ పేజీ తరువాయి

స్తుంది అంత చిన్న కారణాన్ని ఆధారంగా తీసుకుని మునసబు అనుమానితులంటే నే నొప్పుకోను."

"అసలు విషయం చెప్పడానికి మీ కభ్యంతరం లేదుగా."

లేదన్నట్టు తలూపాడు తాత.

"అయితే చెప్పండి"

"కన్న కొడుకు తండ్రి కెప్పుడూ ప్రయోజకుడిలానే కనిపిస్తాడు. కాదని ఎదటివాడు చెబుతే అతని అభిమానం దెబ్బతింటుంది సరిగ్గా ఇక్కడ అదే జరిగింది. మీ మావయ్య కూతుర్ని తన కోడలిగా చేసుకుంటా నన్నాడు మునసబు. కానీ—పిల్ల నివ్వక పోగా ఆయన మొహం ముందే మీ మావయ్య వరుడ్ని అపహేళన చేశాడు. స్పర్థ రావడాని కిది చాలదూ. అవుతే అంతమాత్రంచేతనే నువ్వూహిస్తున్నది నిజమేనని వొప్పుకోగలవా నువ్వు. నీకు వాళ్ల స్పర్థ ఒక్కటే తెలుసు. కానీ, వాళ్ళ స్నేహం గురించి ఇప్పుడు నే నెంత చెప్పినా అర్థం చేసుకోలేవు."

రాజారావు మరేమీ మాటాడలేదు. వాదించినా ప్రయోజనం లేదని మౌనం వహించాడు.

"ఆవిధంగా నీ వూహాగానం ప్రారంభమైతే చాలామందిని నువ్వు అనుమానించవలసి వొస్తుంది" మళ్లా తాతే అన్నాడు.

"అవుతే మీరు మరికొంతమంది గురించి చెప్పాల్సి ఉంటుంది."

తాత నవ్వేడు.

"భలేవాడివి. భయంకరమైన వర్షపురాత్రి అందరికీ ఆశ్రయమిచ్చే పవిత్రమైన దేవాలయంలో పరిచయమై నానెత్తిమీద ఇంత బాధ్యత పెట్టడం తగునా నీకు ?"

"నిజం తాతా. ఈ వూళ్లో మీరే మంచి స్నేహితులు నాకు. మనిద్దర్నీ ఈ దేవుడే స్నేహితుల్ని చేశాడు"

"ఆమాత్రం అభిమానం చాలు"

"అయితే చెయ్యి కలపండి నాతో సహకరించండి" అని తాత చేతిని తన చేతిలోకి తీసుకొన్నాడు తాత ఇంకా నవ్వుతూనే ఉన్నాడు, రాజారావు లేచి నిలబడ్డాడు.

"వూరంతా ఒకమాటు చూడాలని ఉంది. మరోమాటు మిమ్మల్ని తప్పకుండా కలుసుకుంటాను." తాత దగ్గర సెలవు తీసుకుని, చెప్పులు తొడుక్కుని మంటపం దిగేడు. తాత వెనుక నుంచి నవ్వుతూనే అడిగేడు.

"స్నేహితులమన్నావ్ బాగానే ఉంది. నీపేరు నా కింతవరకూ తెలీదు. నా పేరు రామదాసు."

రాజారావు సిగ్గుపడ్డాడు. తర్వాత చెప్పేడు.

"అమ్మ పెట్టిన పేరు రాజారావు. వాడుకలో రాజా. మీరెలా పిల్చినా అభ్యంతరముండదు."

"ముఖస్తుతి కాదు గానీ, నువ్వు మాటకారివి రాజా ! వెళ్లిరా !" అన్నాడు తాత.

* * *

ఆ రాత్రి భోజనాలైన తర్వాత అత్తయ్య దగ్గర కొచ్చి కూర్చున్నాడు రాజారావు. ఆవిడను మునసబు గురించి అడిగాడు. ఆవిడ అతనివైపు చిత్రంగా చూసింది.

"ఎంత స్నేహితులైనా ఉద్రేకంలో తమని తామే మరచిపోవడం సహజం. వస్తుథా పిరికి మనిషైనా ఆ క్షణంలో అతి సాహసవంతుడౌతాడు. పరిసరాలు గుర్తుండవు. తను చేస్తున్నది 'మహా దారుణమైన కార్య' మనీ అనిపించదు."

"మునసబుగారు నాకు బాగా తెలుసు నాయనా !",

"ఉష్ గట్టిగా అనకు అత్తయ్యా ! నా అనుమాన మేదో చెప్పానే గాని యిదే వాస్తవమని వాదించడం లేదు అయినా ఇలాంటి వూళ్లో ఇంకా ఉండటానికి భయంగా ఉంది నాకు. నే నెటూ వెళ్లిపోవలసినవాడినే. నా భయం మీ గురించే. కేవలం మీ గురించే నత్తయ్యా"


సుందరమ్మలో కొంచెం తొట్రుపాటు కనుపించింది.

"మునసబే కాదు. వాళ్లబ్బాయి గురించి గూడా తెలుసుకోవాలి."

"అతను పట్నంలో చదువుకుంటున్నాడు" అన్నది తలుపు దగ్గర నిలబడి అత్తా, అల్లుళ్ల మాటలన్నీ ఆలకించిన వరలక్ష్మి. రాజారావు ఆమెను చూసేడు.



"అవుతే, ఇప్పటివరకూ నువ్వూ యిక్కడే ఉన్నావన్నమాట" అన్నాడు రాజారావు.
కాసేపటి వరకూ ఎవరూ మాటాడలేదు. రాజారావు తన గదిలోకి వెళ్ళిపోతూ అన్నాడు.
"మన జాగ్రత్తల్లో మనం ఉండటం ఎంతైనా మంచిది."
—అతను మంచంమీద నడుం వాల్చేడే గాని నిద్ర పట్టడంలేదు. పక్కమీద దొర్లుతూ ఉదయం తను కలుసుకున్న వ్యక్తుల గురించీ, ఆ ఊరి వాతావరణం గురించీ ఆలోచించడం మొదలెట్టాడు. అతని బుర్ర వేడెక్కింది. పక్కమీద నుంచి లేచి తలుపుకి గడియవేసి సిగరెట్టు ముట్టించేడు. తాత సిగరెట్టుమీద చేసిన వ్యాఖ్యానం హఠాత్తుగా గుర్తుకొచ్చింది. నవ్వుకున్నాడు. నిజమే. అతిగా సిగరెట్లు కాల్చమనేది జాడ్యమే. మానడం మాత్రం తన చాత నయ్యేది కాదు. తనెదురుగా ఉన్న పాతకాలపు ఫోటో కనిపించడంతో, గట్టిగా కళ్ళు మూసుకున్నాడు.
కొంతసేపటికి అతనికి తెలీకుండానే నిద్ర పట్టేసింది.
జానికమ్మ తలొంచుకుని నిలబడ్డది. రాఘవయ్య రౌద్రరూపం దాల్చేరు. ఆయన కళ్ళు ఎర్రబారినై.
"నువ్వు ముండమోపిన దానివని మరచిపోయావు."
జానకమ్మ ధైర్యంగా తలెత్తి చెప్పింది.
"నా చిన్నతనంలోనే పెళ్ళి చేయడం నీ తప్పు."
"ఆ భ్రష్టుడు నిన్నుద్ధరిస్తాడనుకుంటున్నావనుటే! ఒకనాడు నిన్ను నడిగంగలో ముంచేయగలడు. వాడి ఆదర్శాలు నమ్మి వంశ గౌరవాన్ని మంటగలపకు. వాడు సంఘసేవకుడు కాదు మాయల మారి. నీ పాలిటా, నా పాలిటా యముడు చిట్టీ! యముడు."
ఆ మాటతో జానికమ్మకి రోషం పెల్లుబికి వొచ్చింది.
"ఆయన దేవుడు. నాకు మరో లోకాన్ని ప్రసాదించిన మహానుభావుడు."
"అవుతే వెళ్ళు. మళ్ళా నా గుమ్మం తొక్కకు. ఆ మహానుభావుడూ, నీ దేవుడతో వూరేగు. ఫో... వెళ్ళవేం. వెళ్ళు" రాఘవయ్య హుంకరించి జానికమ్మ మెడపెట్టి గెంటేడు. ఆవెనుక తలుపూ మూసేడు.
"అమ్మా." ఏడుపొచ్చింది రాజాకి.
—తలుపు దబదబా శబ్దమయ్యింది. అతను నిద్దలేచాడు. కళ్ళు విప్పాడు. ఇది కలా? పాపిష్టి కల! కల్లోనైనా తండ్రిని చూడ నోచుకోని దరిద్రుడు తను.
మళ్ళా తలుపు శబ్దమైంది.
లేచి తలుపు తీశాడు. గుమ్మంలో సుభద్రమ్మా, వరలక్ష్మి నుంచున్నారు.
"ఏం బాబూ! పలవరించేవా?" అడిగింది సుభద్రమ్మ.
"అమ్మ కలలోకి వొచ్చింది" అన్నాడు రాజారావు.
సుభద్రమ్మకి అతనిపైన జాలి కలిగింది. ఇంత అర్భకుడేం?
"నీది పిరికిగుండె నాయనా! తలుపేసుకో!"
తల్లీ కూతుళ్ళిద్దరూ వెళ్ళిపోయారు. అతను తిరిగొచ్చి మంచంమీద కూర్చున్నాడు. వాచీ చూసుకున్నాడు. మూడు గంటలైంది.




కే. టి. కృష్ణమూర్తి ఆచార్యారిగారి

"మేల్ మాయిల్ మందు"
నల్లరంగు, ఎర్రరంగు పొడలు, దద్దులు, గజ్జి, మరియూ చెడ్డనీరు వ్యాపించి నందుంచే ఏర్పడు వినుగు పుట్టించు రణములు మొదలగు
దీర్ఘకాల చర్మరోగములకు ఉత్తమ నివారిణి
వివరములకు
సిద్ధ డాక్టర్ కే. టి. కృష్ణమూర్తి ఆచారి & సన్సు
5/22, మేల్ మాయిల్, (P. O.) N. A. Dt.


పుష్పము మీ అదృష్టం చెప్పగలదు
మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగామేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములలో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మా ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై నపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయుండి.
PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.

మిగతా కాలమంతా నిద్ర లేకుండానే గడిపేడు

—ఆ సాయంత్రం మాటల సందర్భంలో రాజారావుతో అన్నది వరలక్ష్మి

"ఎందుకనో బావా ? నిన్ను చూస్తుంటే ఏడుపొస్తుంది నాకు."

"అనామకులూ, చాతకానివాళ్లూ ఎదటివాళ్ల దగ్గర సానుభూతి సంపాయించుకోడమే వొక గొప్ప అదృష్టమైతే, గర్వించాలి నేను. కానీ ! వరం—నా క్కావలసింది వొక్క సానుభూతే కాదు. మనశ్శాంతి ! అమ్మ లేదు. నాన్న లేడు. మొన్నటి వరకూ నామమాత్రమైనా ఉన్నాడనుకున్న మావయ్యా లేరు. ఎవరూ లేరు.. నా కెవరూ లేరు." అన్నాడు మొహాన్ని చేతుల్లో దాచుకుంటూ.

"అమ్మ ఉంది. నే నున్నాను." అన్నది వరలక్ష్మి.

అతను ఆ పిల్లవైపు నిశితంగా చూసేడు. పెదాల మీదుగా నవ్వేస్తూ—

"తలుచుకుంటూంటే నాకే ఆశ్చర్యంగా ఉంది వరం ! క్షమాభిక్ష ఆశించినట్టు మావయ్య ద్వారా నాకు లభించకపోయినా, ఆ తండ్రి కూతురివైన నువ్వు—" చివర్ని ఆపేశాడు.

"చెప్పు బావ ! నేను .... నేనేమిటి ?"

"నువ్వు నా పాలిట వరానివి."

ఆ పిల్ల కళ్లల్లో ఆనందమూ, సిగ్గు తొణికిసలాడేయి

సుభద్రమ్మ పిలవడంతో తేరుకుని వంట గదిలోకి వెళ్లింది

రాజారావు వంటరిగా కూర్చుని సిగరెట్టు ముట్టించేడు. అంతలో అతనికో విషయం గుర్తుకొచ్చింది. గబగబా తన గదిలోకి వెళ్లి టార్చిలైటు తీసుకున్నాడు. మఫ్లర్ మెళ్లో వేసుకున్నాడు. పెద్ద పెద్ద అంగ లేసుకుంటూ ఆలయంవైపు నడిచేడు.

అంత దూరాన్నుంచే రాజారావుని పోల్చగలిగాడు రామదాసు తాత. అతను తాత దగ్గరికొచ్చి ఏదో చెప్పబోయాడు గాని, మధ్యలోనే తాత కలుగజేసుకున్నాడు.

"మొత్తానికి కుర్రాడి వనిపించావ్ ! నీ పట్టుదలకి మెచ్చుకుంటున్నాను. పద ఆ స్థలం చూపిస్తాను."

రాజారావు ఆశ్చర్యపోతూ అడిగేడు

"ఏ స్థలం ?"

"నువ్వెంత దాచినా నీ మెళ్లో మఫ్లర్, నీ చేతిలో టార్చిలైటు నీ ఉద్దేశ్యాన్ని బైట పెడుతూనే ఉన్నాయి. నీ మావయ్యని హత్య చేసిన చోటుకే కదూ నీ ప్రయాణం.

"భలే .... కనిపెట్టేశారే."

"నీ నేస్తాన్ని. పైగా కొద్దో గొప్పో వయస్సున్న వాణ్ణి. నా కది కష్టం కాదనుకుంటాను. వొప్పుకుంటావా ?"

ఇద్దరూ నవ్వుకున్నారు.

కనుచీకటి పడుతూండగా వూరు నుంచి బయటపడ్డారు. శ్రమ తెలీకుండా ఉండేందుకు దార్లో తాత కథలు చెప్పడం ప్రారంభించేడు. రెండు మైళ్లు పైగా నడిచిన తర్వాత తాత ఒక చోట ఆగి—

"ఆ స్థలం ఇక్కడికి ఆరు ఫర్లాంగులుంటుంది" అన్నాడు.

"పదండి తొరగా".

"కొంచెం ఆగు కుర్రాడివి. ఏకబిగిని ఎంత దూరమైనా నడువగలవ్ నా విషయం ఆలోచించు మరి". అన్నాడు తాత

రాజారావు సిగరెట్టు ముట్టించేడు.

"నిన్న నీకో మాటిచ్చాను -- అనుమానించే ఒంతు నీదైతే, దానిక్కావలసిన కొందరి మనుషుల జాబితా యిస్తానని. అంచేత మరో మనిషిని నీకు పరిచయంచేయాల్సి ఉంటుందిప్పుడు"

"థేంక్స్. చెప్పండి" అన్నాడు రాజారావు


ఇద్దరూ మళ్ళా నడక ప్రారంభించేరు. దార్లో తాత చెప్పుకుపోతున్నాడు.

"ఈ పక్క వూళ్లో ఆచారిగారని మీ మావయ్య లాంటి వైద్యుడొకాయన ఉన్నారు రాబడి విషయంలోగానీ, పరపతి విషయంలోగానీ మీ మావయ్య ముందు ఆయన నిలబడలేకపోవడమనేది నిజం ఆచారిగారు సేకరించలేని మూలికలు ఈయన సేకరించేవారు. ఆచారిగారివూళ్లో కొంతమంది మావయ్యగారి దగ్గరే వైద్యానికొచ్చేవారు ఈవిధంగా ఆచారిగారికి మావయ్యగారి మీద ఈసు కలగడంలో ఆశ్చర్యం లేదు. మునసబుగార్ని చిన్న కారణం తీసుకుని ఎలా అనుమానించావో, అదేవిధంగా ఆచారిగార్నికూడా నువ్వు అనుమానించవలసిందేను." అన్నాడు తాత.

"వై నాట్ ? తప్పకుండాను. అనుమానించడమనేది నేరంకాదు తాతా."

"ఏమో అదృష్టవశాత్తు మన అనుమానమే 'నిజం' కావచ్చు. చెప్పలేంకదా." అన్నాడు రాజారావు.

ఆ మాట అనేసి తన ఆలోచనలను ఆచారిగారి వైద్యమూ వగైరాలపై సాగించాడు రాజారావు. తాత మాత్రం మవునంగా నడుస్తున్నాడు. కొంత దూరం ఒచ్చాక తామొస్తున్న బాటని గమనించి

చూసేడు రాజారావు.

మొన్న తను ఒస్సుదిగి యీ వూరొస్తున్నప్పుడు యిదే త్రోవనొచ్చేడు ఆ విషయమే తాతతో చెప్పాడు తాత ఒకచోట రోడ్డుదిగి ప్రక్కత్రోవని నడవడం ప్రారభించాడు అది బీభత్సకరంగా ఉన్న తుమ్మ చెట్ల మధ్యనుంచి పోగాల్సి ఉన్నది మనిషి నడవడానికి వీలుగా చిన్న కాలిబాట మాత్రం ఉంది అటూ యిటూ తుమ్మతుప్పలూ, కొంచెం దూరంలో సరుగుడు చెట్లూను తాత అన్నాడు.

"ఉత్త రోజుల్లోనే యీ ప్రాంతాల జనసంచారం అట్టే ఉండేదికాదు మావయ్యగారు పోయిన దగ్గర్నుంచి యీ పక్కకి రావడానికి పగలే భయపడుతున్నారు వూరివాళ్ళు".

"మొన్ననే నేవూరొస్తున్నప్పుడు కూడా భయపడుతగానే వచ్చాను, అప్పటికి రాత్రి తొమ్మిదైనా కాలేదు." అన్నాడు రాజారావు బెరుగ్గా.

మరి కొంతదూరం వెళ్ళి, అక్కడ ఆగిపోయాడు తాత వాళ్ళకి కొంచెందూరంలో మోకాలు బంటి పచ్చగడ్డి, పిచ్చి మొక్కలూ పెరిగి ఉన్నాయి. ఆ కాస్త మేరా భయంకరంగా ఉంది సరుగుడి చెట్ల గుంపు మీదుగా ప్రయాణంచేసే ఈదురుగాలి తాలూకు శబ్దంకూడా, ఆ నిశ్శబ్దంలో భయం పుట్టిస్తుంది.

తాత తనెదురుగా ఉన్న స్థలం వైపు చెయ్యెత్తి చూపుతూ "అక్కడే మావయ్యగారి శవం పడున్నది ఆయన పక్కనే రక్తసిక్తమైన కొడవలి ఉన్నది." అన్నాడు

రాజారావు సిగరెట్టు పారేశాడు మరోకొత్త సిగరెట్టు వెలిగించాడు అగ్గిపెట్టెపైన రేపర్ చించుతూ ఏదో ఆలోచనలో మునిగిపోయేడు తాత రాజారావుతో వాళ్ళ మావయ్యగారి హత్య తాలూకు వివరాలేవో చెప్తూనే ఉన్నాడు ఆయన చెప్తున్నవన్నీ వింటూ రాజారావు చుట్టుపక్కలన్నీ శ్రద్ధగా గాలించి వెదకడం ప్రారంభించేడు అతని మస్తిష్కంలో ఏవేవో ఆలోచనలు, బుర్ర వేడెక్కిపోతోంది. అయినా అతను పిచ్చికుక్కలా ఆ ప్రదేశమంతా తిరిగేస్తున్నాడు

తాతకిదేమీ అర్థంకాలేదు రాజారావు మరో సిగరెట్టు ముట్టించేడు. ఖాళీ అగ్గిపెట్టెను పారేశాడు. ఒకచోట నించుండిపోయాడు. చేతో మొహాన్ని రుద్దుకున్నాడు అకస్మాత్తుగా అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగేయి కళ్ళొత్తుకుంటూ అన్నాడు.

"అంత గొప్పగా బ్రతికిన మనిషి చివర్కి వూరికి దూరంగా, యీ దిక్కుమాలిన చోట నిర్దాక్షిణ్యంగా హత్యచేయబడ్డాడు. విధినేమనాలి తాతా?" అతని గొంతు గాద్గదికమయ్యింది.

"అదే నాయనా లీల! నీకూ నాకూ అంతుపట్టని లీల." అన్నాడుతాత రాజారావు భుజాల్ని తట్టుతూ

—మరో పది నిముషాల్లో ఇద్దరూ యింటి దోవ పట్టారు. వూళ్ళోకి ఒచ్చే వేళకి వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. ఎక్కడా ఏవిధమైన అలికిడీ లేదు. ఆసరికి అందరూ గాఢమైన నిద్రకి లొంగిపోయి ఉంటారు

తాత దగ్గర సెలవు పుచ్చుకుని యింటి వైపు కదిలాడు రాజారావు.

— రామదాసు తాతకి నిద్రపట్టలేదు. పాత ట్రంకులో ఉన్న టార్చి తీసుకున్నాడు, తలకి టవలు చుట్టుకున్నాడు, ఆ రాత్రి చలిలో ఒంటరిగా ఆ హత్యా ప్రదేశంవైపు నడకసాగించాడు.

(సశేషం)


ఋతుక్రమం ఆలస్యమైతే?

విచారపడవద్దు ప్రఖ్యాతిగాంచిన "దేవి పిల్సు" వాడండి




పూర్తికోర్సు ప్యాకెట్టు 28 మాత్రలు వెల రు. 11/- సగం కోర్సు ప్యాకెట్టు 14 మాత్రలు వెల రు. 6/- వి. పి. పి. అదనము ప్రతిచోట దొరకును

"దేవి పిల్సు" ముఖ్యంగా ఆలస్యమైన, క్రమముగాకాక పోయిన, బాధతో కూడిన లేక ఆగిపోయిన బహిష్ఠకు దేవి పిల్సు బాగుగ గుణమిచ్చును

1 అన్ని సందర్భములలోను శీఘ్రముగాను, అమోఘముగాను పనిచేయును 2 ఏస్థితిలోను ఆరోగ్యమునకు ఎట్టిహాని కలిగింపదు

MFRS - SEENU & CO., MADRAS-21.

మెసర్స్. డి. జె. ఫరీక్ అండ్ కంపెనీ, సుబాష్ రోడ్, సికిందరాబాద్.


పసి బిడ్డలకు పరమమిత్రము

I.T.L. గ్రైప్ సిరప్

మీ బిడ్డ ఏడిస్తే కంగారు పడకండి. అది వాని చిన్నారి కడుపులో కలిగిన బాధచే కావచ్చు. ఐ.టి.ఎల్. గ్రైప్ సిరప్ ఆ బాధ నిట్టె తొలగిస్తుంది. తెలిసిన తల్లులు ఎప్పుడూ ఒక ఐ.టి.ఎల్. గ్రైప్ సిరప్ సీసాను ఇంటిలో ఉంచుకుంటారు. పిల్లల జీర్ణాశయ బాధలకిది పెట్టింది పేరు.

తయారుచేయువారు.


ది మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లేబరేటరీ లిమిటెడ్, బెంగళూరు-3




* మద్రాసు సేల్సు డిపో: 35/37, తంబుశెట్టి వీధి, మద్రాసు-1.
* బెంగుళూరు సేల్సు డిపో: 71/4, ఆర్కాట్ శ్రీనివాసాచార్ వీధి.
* ఆంధ్రప్రదేశ్‌కు సెల్లింగు ఏజెంట్లు: మెసర్స్. వెంటిలెక్స్, సికిందరాబాదు.
* హుబ్లి & కర్నాటకకు సెల్లింగ్ ఏజెంట్స్: మెసర్స్ కర్నాటక్ & దక్కన్ ఏజెన్సీస్, హుబ్లి.



# అసురసంధ్య



## సింగరాజు రామచంద్రమూర్తి

## 3

నిర్మానుష్యంగా ఉన్న వీధివెంట గబగబ అడుగు లేసుకుంటూ ఇల్లు చేరుకున్నాడు రాజారావు. ఆవరణలోకి అడుగు పెడుతూ టైము చూసుకున్నాడు. తొమ్మిది గంటలు దాటింది.

"పాపం వీళ్ళని భోజనానికి ఆలస్యం చేశాను ఏమనుకుంటున్నారో ఏమో !" అనుకుంటూ గుమ్మం దగ్గరకు వచ్చిన అతనికి సుభద్రమ్మ గారు ఎదురయింది

"వచ్చావా నాయనా ! నీ కోసం ఇందాకటి నుంచి ఎదురు చూస్తున్నాను" అంది ఆవిడ— మీద నుంచి పెద్ద బరువు తీసినట్లుగా

సిగ్గు పడిపోయాడు రాజారావు.

"లేదత్తయ్యా, అలా రామదాసు తాత — అదే ఆ ముసిలాయనతో వెళ్ళాను. రావడం చాలా ఆలస్యం అయిపోయింది పాపం నీకిబ్బంది కలగ చేశాను."

"సరేలే !! ఆ సంగతి ఇప్పుడసలు ఆలోచించం దేవరుట ? ప్రొద్దుక్రుంకేసరికి అందరూ కొంప, లకి చేరుకుంటారు ఈ పల్లెటూళ్ళలో అటు వంటిది నువ్వు తొమ్మిదేసినా రాకపోవడం, అందునా ఇక్కడికి కొత్త వాడివి కావడం అన్నిటి కన్నా మించి" ఆమె గొంతు రుద్ధమయి పోయింది

కాని ఆమె చెప్ప బోయేదేమిటో రాజారావు వూహించుకున్నాడు

హాల్లోకి రాగానే అంతవరకు ఆత్రంగా గుమ్మ కేసి చూస్తున్న వరలక్ష్మి ఛంగున లోపలికి వెళ్ళి పోవడం అతని కంట బడింది

నవ్వుకున్నాడు

భోజనం చేస్తూ తను చూసిన విషయాలు, విన్న మాటలు చెబుతుండం అతనికి అలవాటు అయినా తనీ రోజున చూసినది హత్యా ప్రదేశం కావడాన ఆ ప్రసిక్తి తేవడానికి అతనికి ఒక పట్టాన ధైర్యం చాలింది కాదు.

అతను చెప్పక పోవడం వలన ఆవిడే అడిగింది:

"ఎక్కడికి వెళ్ళావు ఇంత ఆలస్యమయింది ?" అని

కొంచెం సేపు తటపటాయించి అన్నాడు రాజారావు "మావయ్యని— మావయ్య హత్య చేయబడిన చోటుకి" అని

కాసేపు ఎవ్వరూ మాట్లాడలేదు

గుమ్మంకి అవతలగా నిలబడి వరలక్ష్మి అడిగింది "ఎందుకుట ?" అని

"ఎందుకు అని అడుగుతే సూటిగా సమాధానం చెప్పలేను గాని అది ఏమయినా సాయ పడుతుందేమోనని ! రామదాసు తాతని తీసుక, వెళ్ళమంటే చూపించాడు

"ఆ ప్రదేశం అంతా చాలా నిర్మానుష్యంగా గాను, భయం కలిగించేదిగాను ఉందత్తయ్యా! చుట్టూ తుమ్మ చెట్లు, కింద మోకాలు లోతున పచ్చగడ్డి, పిచ్చి మొక్కలు...... కాసేపు అక్కడ

నిలబడతా వానన్నలా తెలియని దిగులు, బాధ కలుగుతాయనుకో! నేనిక అక్కడ ఉండలేక పోయాను."

సుభద్రమ్మగారు నిశ్శబ్దంగా కళ్ళు ఒత్తుకుంది.

"అయినా మావయ్యకి పిచ్చిగాని ఈ రోజుల్లో వైద్యానికి అంత కష్టపడాలా— చేతికి అందింది. వాళ్ళ ముఖాన కొట్టి ఇదే మందు అంటే వెళ్ళిపోతున్నారు. ఆ ఇచ్చిన మనిషి మీద నమ్మకం ఉంటే తక్కున నయమయి పోతున్నాయి కూడా. లేకపోతే 'వైద్యుడు' అని బోర్డు పెట్టిన ప్రతివాడికి కుటుంబాలు ఎలా గడిచి పోతున్నాయని...."

అతనింకా ఏదో అనబోతుంటే వరలక్ష్మి "మరీ అంత తేలిగ్గా మాట్లాడబోకు బావా, ఎవరో కొందరు ఉన్నారని అందరినీ అలా అంటే ఎలా— మా నాన్నగారిలాగా దానిమీద పరిశోధన చేసేవాళ్ళు బోలెడు మంది" అంది కొంచెం నిష్ఠూరంగా.

రాజారావు ఖంగారు పడ్డాడు.

"నా ఉద్దేశ్యం అది కాదు వరం !" అన్నాడు నవ్వటానికి ప్రయత్నిస్తూ.

కాని వినేందుకు వరలక్ష్మి అక్కడలేదు !

"అయినా మన ఖర్మగాని నాయనా. ఆయన అంతక్రితం అలా ఎన్నిసార్లు వెళ్ళారు కారు. అక్కడికీ నేనూ నీలానే చెబుతూండే దాన్ని — "ఎందుకు అంతగా శ్రమ పడతారు, మీ శరీరం కూడా మంచిది కాదు. పోని ఆ వెళ్ళే దేమిటో పగటిపూట వెళ్ళరాదా— అర్థరాత్రి అపరాత్రి పోకపోతే" అని. ఆయన నవ్వేశేవారు—"ఈ వూళ్ళో పుట్టి పెరిగిన వాడిని, ప్రతి అంగుళం నేలా నాకు పరిచయ మయినదేనే పిచ్చిదానా" అని.... ఇందాక నువ్వు రావడం ఆలస్యం అయితే నా మనస్సు ఎన్ని విధాలయిపోయిందో తెలుసా ? పిచ్చిపిచ్చి ఆలోచనలు కూడా వచ్చాయి. ఎంతగా ఆపుగుందామన్నా ఆగలేదు. దెబ్బతిని ఉండటాన్న మనస్సు ఎప్పుడూ కీడునే శంకిస్తుంది.... అవ్వాళ కూడా ఇంకా వస్తారు. ఇంకా వస్తారు అని చూస్తూ కూర్చున్నా. వరలక్ష్మి భయపడినా నేనే ఇంకా దానికి ధైర్యం చెప్పాను. "మీ నాన్నని నా పదహారవ ఏట నుంచి ఎరుగున్నదాపూన్ని, ఆయన కిలా రావడం అలవాటే" అని. ఖబురు విన్నాక కూడా తప్పేమో అనిపించింది చూసేదాకా......"

రాజారావు ఈ మాటలను వినిపించుకునే స్థితిలో లేడు. వరలక్ష్మి అలా వెళ్ళి పోవడం అతన్ని కలవర పెట్టింది. గబగబ భోజనం ముగించుకుని గదిలోకి వెళ్ళాడు. కొద్ది సేపటికి వక్కపొడి తీసుకొచ్చింది వరలక్ష్మి.

"కోపం వచ్చిందా వరం నా మాటకి" అనడిగాడు నేరస్థుడిలా.

"ఏ మాటకి బావా ?"

"అదే— వైద్యం చేసే వారంతా.... అని నేను అన్న దానికి."

ఫక్కున నవ్వేసింది వరలక్ష్మి. "ఓ అదా, కోపం దేనికి ? నీకు మాత్రం తెలియదూ నాన్నగారంటే నీ కెంత గౌరవం ఉందో ?"

"భయపడి పోయాను సుమీ నీకు కోపం వచ్చిందని.... ఇవ్వాళ ఆలస్యంగా వచ్చి అత్తయ్యని ఖంగారు పెట్టేశాను."

"అవును బాబూ, భలే భయపడి పోయాం" అంది బుంగ మూతి పెట్టి వరలక్ష్మి.

" 'పోయాం' అంటున్నారు తమరుకూడా..!"

"పో ! బావా !"

ఇద్దరూ ఫక్కున నవ్వేశారు. నవ్వుతున్న వరలక్ష్మిని చూసి ముగ్ధుడయి పోయాడు రాజారావు. అంతలోనే సీరియస్‌గా—

"పల్లెటూళ్ళను గురించి నాకున్న కొన్ని సదభిప్రాయాలు పటాపంచలయి పోయాయి వరం ! ఇక్కడి జనాభా యావత్తు అమాయకులని, వాళ్ళ పనులు, వాళ్ళ గోలే కాకుండా పొరుగువారి సౌభాగ్యానికి కూడా పాటు పడతారని, వాళ్ళకేమయినా కాల్లో ముల్లు గుచ్చుకుంటే అది తమకి జరిగినట్లుగానే బాధ పడిపోతారని అనుకునే వాడిని. ఇప్పుడు నేను కొద్దిగా పొరబడ్డానని తెలిసి వస్తోంది. పొరుగువారిని గురించి పల్లెటూళ్ళలో పట్టించుకున్నంతగా ఇంకెక్కడా పట్టించుకోరు. అయితే అది వారి మంచి గురించి కాదు— వారిలో ఏదయినా తప్పుంటే దాన్ని భూతద్దంలోంచి చూస్తారు. చూపిస్తారు. కొత్త వాళ్ళెవరయినా..."

"ఇంతకీ ఇప్పుడేమయిందంటావు బావా ?"

"నాకీ వూరి వాతావరణం నచ్చడం లేదు వరం. ఎవరిని చూసినా మరొకడి మీద కథలు చెప్పేవాడే ! ఎవరు మంచో, ఎవరు చెడో తెలిసి చావదు."

పకపక నవ్వింది వరలక్ష్మి. తెల్లబోయాడు రాజారావు. . .

"ఇదా నీ బాధ. వాళ్ళని గురించి అంతగా పట్టించుకో కూడదు బావా ! మనం అడిగితే చెబుతారా అడక్కుండానే చెబుతారా ? చిన్నప్పటి నుంచి బస్తీలో పెరిగిన వాడివి పాపం— ఇక్కడి వారితో ఎలా మెసులుకోవాలో తెలియదు నీకింతే !.... హాయిగా కలలు కంటూ పడుకో— వస్తాను"

అతను మాట్లాడలేదు.

"కోపమా ?"

"ఎందుకుటా ?"

"ఏదయినా పుస్తకం కావాలా ?"

"కలలు కనమన్నావుగా— నాతో మాట్లాడేవి కలలే !"

"పోనీ నేను కలలో కనబడతాగా — గుడ్



"ఇంట్లో అమ్మగారేం పని చెప్తారా? అంటారు మీరు...ఇదుగో అమ్మగారు

మెత్తగా నవ్వి పడుకున్నాడు రాజారావు.

తెల్లవార్లు అతనికి తుమ్మెదలూ, పాలరాళ్ళూ కొలనులో ఈదే చేపపిల్లలూ, సంపెంగ పూవులూ, శంఖాలూ అగపడ్డాయి. వాటి మీదుగా అతను హాల్లో చూసిన ఫోటో మీదికి పోయిందతని మనస్సు తళ్ళీ కనబడింది. ఆమె వంక చూసేందుకు ప్రయత్నించాడు. . . .

తలుపు కొట్టిన చప్పుడుకి ఉలిక్కిపడి లేచాడు రాజారావు. గభాలున తలుపుతీసి అవతల నిలబడిన తల్లీ కూతుళ్ళని చూశాడు.

" 'అమ్మా' అని అరిచావు నాయనా, నీకు కలలు ఎక్కువగా వస్తాయిలా ఉంది" అంది సుభద్రమ్మగారు.

కళ్ళు నులుముకుని చూశాడు. అప్పుడే వాళ్ళ స్నానాలు కూడా అయినట్లున్నాయి

"కాఫీ తయారయింది ముఖం కడుక్కో" అని వెళ్ళిపోయింది సుభద్రమ్మగారు.

వరలక్ష్మి నవ్వుతూ "రాత్రి గట్టిగా నిద్ర పట్టేసింది బావా— కలలోకి రాలేక పోయాను సారీ" అంది.

కాఫీ తాగుతూ ఆలోచనలో పడిన రాజారావు చూసి "అలా ఉన్నావేం నాయనా ?" అనడిగింది సుభద్రమ్మగారు.

"ఏంలేదత్తయ్యా" అన్నాడు.

అన్నాడేగాని ఆమెకి చెబుదామనుకున్న మాటల్ని ఎలా చెప్పాలా అని ఆలోచిస్తూనే ఉన్నాడు.

"బావకి మన వూరు ఏమీ నచ్చలేదటమ్మా" అంది వరలక్ష్మి నవ్వుతూ.

"అవునత్తయ్యా, ఆ విషయం చెబుదామనే నా ప్రయత్నం. . . . నాకీ లోకంలో నా అనేవారెవరయినా ఉన్నారా అంటే మీరే ! మావయ్యవున్నన్నాళ్ళూ ఈ వూళ్ళో ఆయన ఉండవలసిన అవసరం ఉంది— సంపాదన ఉంది కాబట్టి, వూళ్ళో వాళ్ళు ఆయన సాయం అపేక్షించేవారు కాబట్టీ, వైద్యుడయిన వాడికి వాళ్ళకి సేవ చెయ్యడం విద్యుక్తధర్మం కాబట్టి !

"ఇప్పుడు ఆ బంధం పోయింది. మీకీ వూళ్ళో ఇలు పొలం ఉన్నాయి. ఆ పొలం మీది ఆదాయంతోటే కుటుంబం నడవాలి. మీరు ఇద్దరూ ఆడవాళ్ళు. పొలంలో ఆడవాళ్ళు పనిచేసే కుటుంబం కాదు మనది. కాబట్టి అది ఎవరికయినా కట్టుబడికిచ్చి వాడిచ్చేదాంతో కాలం వెళ్ళబుచ్చడం తప్ప మీరూ చేయగలిగింది లేదు.

"నేనూ ఏదో గౌరవంగా ఉండే ఉద్యోగం చేసుకుంటూ సుఖంగానే కాలం గడుపుతున్నాను. మీరెవరో తెలియని రోజుల్లో, మీతోటి పరిచయం ఆత్మీయతగా మారని రోజుల్లో అయితే నా ఉద్యోగం, నా జీవితమే నాకు పరమావధిగా కనిపించాయి. కాని ఇప్పుడు పరిస్థితి వేరు. నేను ఇంటికి ఆలస్యంగా వస్తే బాధపడేవాళ్ళు నాకున్నారు. అయినా వాళ్ళని అడవి లాంటి వూళ్ళో వదిలి వచ్చానే అన్న బాధ నాకూ ఉండిపోతుంది.

"కాబట్టి అత్తయ్యా! నాదొక్క కోరిక— లేదు ప్రార్థన. మీరు కూడా నాతోపాటు వచ్చేయండి. మీకు నా ప్రాణం ఉన్నంత వరకు ఏ లోటు రానీయను. మీకు మగదక్షత లేదు. నాకూ మీకన్న అయినవాళ్ళు లేరు. మనం అంతా వేరే వేరే ఉండి ఒకరి కోసరం ఒకరం దిగులు పడేకన్నా కలో గంజో కలిపి తింటూ ఒకే చూరుకింద ఉంటే మనశ్శాంతి ఉంటుంది. ఏమంటావత్తయ్యా ?" అని సుభద్రమ్మగారి వంక చూశాడు ఏమంటుందా అన్నట్లు. ఆవిడ కాసేపు ఏమీ మాట్లాడలేదు. చివరికి.

"నువన్న మాట బాగానే ఉంది నాయనా, ఆడది ఎప్పుడూ మగవాడినీడన సుఖంగా కాలం వెళ్ళబుచ్చవలసిందే ! కాని ఉన్న వూరు, మనవాళ్ళనుకునే వాళ్ళ మధ్య నుంచి బయటికి పోవడం ఎలా ?"

"అక్కడే నువ్వు పొరబడ్డావత్తయ్యా— ఇక్కడి వాళ్ళు నువ్వనుకుంటున్నంత మంచివాళ్ళు కారు. అందులో కొందరు 'మంచి' అన్న మాటకే అర్థాలు కారు. నేను వచ్చినప్పటి నుంచీ చూస్తున్నాను

49 వ పేజీ చూడండి


# కాల్గేట్‌తో నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి


## రోజంతా దంతక్షయం కాకుండాకూడా కాపాడుకోండి!




ఎందుకంటే: ఒక్కసారి తోముకొంటేనే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును. కాల్గేట్ ఏ విధముగా? గురికి నోటి దుర్గంధమును వెంటనే అపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని దంత శాస్త్ర చరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియ చేయనంతలా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది. ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమం తప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని పచేతనమైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లి పోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది. పిల్లలు కాల్గేట్‌తో పళ్లు తోముకొనుటకు యిష్టపడతారు ఎందుకంటే చాల పేపు ఉండే దాని పిప్పరమెంట్ వంటి రుచి అంటే వారికి ప్రీతి.

మీకు పొడరు కావాలంటే, ఈ లాభములన్నీ మీరు కాల్గేట్ టూత్ పొడరు ద్వారా పొందగలరు...ఒక డబ్బా నెలలు వస్తుంది.

కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే
- నోటి దుర్వాసనను పోగొట్టును
- దంతక్షయమును నిరోధించును
- పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును




పొడరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

ఇక్కడి వాతావరణం— మనుష్యుల తీరూ. నోటితో మాట్లాడి నొసటితో వెక్కిరించే వాళ్ళు ఎక్కువగా అగపడుతున్నారు నాకు అది మరి నా దృష్టిలోపమేమోనని వారిమీద సదభిప్రాయం కలిగించుకుందామని తీవ్రంగా ప్రయత్నించాను కాని అది సాధ్యం కాలేదు కాదు సాధ్య పడవలసిన అవసరం కూడా లేదని తరువాత తెలుసుకున్నాను.

రోజూ చూసే ముఖాలే కాబట్టి కొందరిని గురించి మీరేమీ పట్టించుకోవడం లేదు. వారిని గురించి చెడుగా చెపితే నమ్మరు. మీకు వాళ్ళు మంచి వాళ్ళు కారేమోనన్న ఆలోచన వస్తే అలా వచ్చినందుకు భయపడి పోతారు . . ఒక్క మాట అడుగుతానత్తయ్యా— ఇతరులకి ఏ అపకారం తలపెట్టని మావయ్య ఈ వూళ్ళో అమానుషంగా చంపబడ్డాడు ఎందుకంటావు ?"

సుభద్రమ్మ సమాధానం చెప్పలేదు

"నాకు తెలుసత్తయ్యా నువ్వు చాలా అమాయకురాలివని నాలుగు వూళ్ళు చూసిన నాకు వయస్సులో చిన్నవాడయినా నీకన్న ఈ విషయాల్లో అనుభవం ఎక్కువ ఉంటుందత్తయ్యా మిమ్మల్ని ఇటువంటి మనుష్యుల మధ్య వదిలి పెడితే నాకు మనశ్శాంతి ఉండదు నేనా వెళ్ళక తప్పదు కాబట్టి ప్రార్థిస్తున్నాను నిన్ను— నా వెంట రండి పువ్వుల్లో పెట్టి పూజిస్తానని అనను గాని నాలో శక్తి ఉన్నంత వరకు మీకు ఏ లోపం రానీయను."

సుభద్రమ్మగారు ఏమీ మాట్లాడలేదు.

"ఏమత్తయ్యా ?"

"నన్ను ఆలోచించుకోనీయి నాయనా !" అంది ఆవిడ

రాజారావు లేచి గదిలోకి వచ్చేశాడు అతని తలలో ఆలోచనలు తేనె టీగల్లా ముసురుకుంటున్నాయి. తను వాళ్ళనలా అర్థతరంగా వదిలి పోలేడు. వాళ్ళకి ఉన్న ఆశ్రయం ఒక్కటే పోయింది. వాళ్ళలని పోషించడం తన కర్తవ్యం. తన ధర్మం తన కానందం కలిగించేది కూడా ! . ఎలాగయినా అత్తయ్యని ఒప్పించాలి వరలక్ష్మి ద్వారానయినా ప్రయత్నించాలి. తను మాత్రం ఈ బాధ్యత స్వీకరించాలి అప్పుడే తనకి తృప్తి..

చప్పుడయితే వెనక్కి తిరిగాడు వరలక్ష్మి నిలబడి ఉంది.

ఆమె వంక చూశాడు. ఏవేవో ఆలోచనలతో మబ్బులను జయించేందుకు ప్రయత్నిస్తు చంద్రుడిలా ఉంది ఆమె ముఖము

"కూర్చో వరం !" అన్నాడు రాజారావు తను కూర్చుని.

వరలక్ష్మి మాట్లాడకుండా కూర్చుంది

"నువ్వయినా చెప్పు వరలక్ష్మీ, ఈ పాడు వూరితో మీకింక సంబంధం ఏమిటి ? ఈ ఇంట్లో తిరుగుతుంటే మావయ్య గుర్తుకు రావడం లేదూ ? మీకు ? ప్రొద్దు క్రుంకితే చీకటి పడితే ఈ చీకటి మామయ్యని పొట్ట పెట్టుకుందని అనిపించడం లేదూ ? అలా దారి వెంట తుమ్మచెట్లకేసి చూస్తే మావయ్యని కబళించినా ఇంకా అసంతృప్తితో వికటాట్టహాసం చేస్తున్న మృత్యువు కనిపించడం లేదూ ? వీధిలో కొందరు మనుష్యులని చూసినప్పుడు మావయ్యని నిర్దాక్షిణ్యంగా చంపిన వ్యక్తి వాడేమోనని అనిపించడం లేదూ ?...."

# అసురసంధ్య

13 వ పేజీ తరువాయి

"బావా !" ఆశ్చర్యంగా అతనికేసి చూసింది వరలక్ష్మి.

"అవును వరలక్ష్మి, నాకలా అనిపిస్తోంది అలా కనిపిస్తోంది. ప్రతిదీ మావయ్యనే గుర్తు చేస్తోంది. ఈ స్మృతులు మిమ్మల్ని వెంటాడటం లేదూ ?"

". . . . . ."

"మాట్లాడవేం వరం, నేనేం పరాయి వాడినా ? మీరు నా వెంట ఎందుకు రారూ ? ఆ మాత్రం అవకాశం నాకెందుకీయరు ?" అతని కంఠం రుద్ధమయిపోయింది ముఖాన్ని చేతుల్తో కప్పేసుకున్నాడు.


వరలక్ష్మి అతనికి దగ్గరగా వచ్చి "ఎందుకు బావా అంత బాధపడతావు ? నువ్వు "స్మృతులు వెన్నాడటం లేదూ ?" అన్నావు కాని అందులోనే అమ్మకి మధురమయినవీ ఉండచ్చుగా ! అమ్మ ఈ ఇంటికి కొన్ని ఏళ్ళ క్రితం కొత్త పెళ్ళి కూతురిలా వచ్చిందన్న మాట మర్చిపోతున్నావు బావా మొదటి సంసార మాధుర్యాన్ని, నాన్నగారి మంచి మనసుని ఆవిడ తెలుసుకున్నది ఈ ఇంట్లోనే ! మరి ఆవిడకివి మధురమయినవి కావూ ?"

ఒక్కసారి తలెత్తాడు రాజారావు

"క్షమించు వరం, నేను చాలా ఆవేశ పడుతున్న ఏమేమిటో మాట్లాడాను ఎంతసేపూ నా దృక్పథంలోంచే చూశాను కాని ఈ విషయాలు నా మనసులోకి రాలేదు . ఒక హత్య జరిగింది మన కుటుంబం మీద ఎవరికయినా క్రోధం ఉండి ఇది ఇంతటితో ఆపకపోతే ఏమయిపోతారు అనే నేను ఉద్రేకంతో మాట్లాడింది. కాని ఒక్కటి మాత్రం చెబుతున్నాను మిమ్మల్నిక్కడ వదిలి వెళ్ళిపోతే నాకు మనశ్శాంతి ఉండదు."

"పిచ్చి బావా, మాకు మాత్రం నీ కన్న కావలసినవా రెవరున్నారు చెప్పు ? అమ్మ తప్పకుండా ఒప్పుకుంటుంది నేనూ సమయంచూసి నచ్చచెబుతాను నాకూ ఈ ఇంట్లో ఉండడం భయంగా ఉంటోంది నాన్నగారు గుర్తుకొస్తారు ఎంతసేపూను. అలా కుర్చీకేసి చూస్తే ఆయన కూర్చున్నట్లే ఉంటుంది" పమిట చెరుగు ముఖాన కప్పుకుంది వరలక్ష్మి.

రాజారావు ఆమె రెండు భుజాలూ పొదివి పట్టు






## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్ని మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ అగాయితు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P B 86, JULLUNDUR CITY

## నాణ్యత మరియు పొదుపు కుటుంబం అంతటికి




## కాల్గేట్

బహుళ విధోపయోగ టాల్క్

అపురూపమైన పువ్వుల శాశ్వత సువాసనగలది।


## అసుర సంధ్య

కుని "ధైర్యంగా ఉండాలి వరం మా అమ్మ పోయినప్పుడు నాకు సానుభూతి చెప్పేవారు కాగా కరువయి పోయారు తెలుసా ?. . . .

"చిన్న తనం నుంచి ఈ పల్లెలో ఉండిపోయావు. అసలు బస్తీలో వాళ్ళు వేసుకునే బట్టలు, అలంకరణ ఉంటే నువ్వింకా ఎంత అందంగా ఉంటావో తెలుసా వరం ! నాన్న నీకు సంస్కారం, చదువు చెప్పాడు. నేను నిన్ను అందాలరాణిని చేస్తాను" అన్నాడు నవ్వుతూ.

"ఎందుకుట ?" అనడిగింది గోముగా.

"ఎందు కేమిటోయ్ రాణిగారూ— స్వార్థం."

ఫక్కున నవ్వి అతని చేతుల్లోంచి పారిపోయింది వరలక్ష్మి.

రాజారావు బట్టలు వేసుకుని బయటికి నడిచాడు—

వరలక్ష్మికి ఎటువంటి అభ్యంతరం లేదు కాబట్టి అతనికి అత్తయ్య కూడా చివరికి ఒప్పు కుంటున్న నమ్మకం కలిగింది— "అయినా చెప్పలేం, ఈ పెద్ద వాళకి ఏదయినా తట్టిందంటే ఇంకెవరెన్ని చెప్పినా ఒప్పుకోరు. అదృష్టవశాత్తు ఆమె ఒప్పుకుంటే తనంత అదృష్టవంతు డుండడు. అయిన వాళ్ళని చేరదీసి బాధ్యత స్వీకరించిన తృప్తి ఉంటుంది. ఇలా అదృష్టం బావుంటే వరలక్ష్మి తనదవుతుంది. తన జీవితం "ఓ హో!". ఆనందంలో తేలి గుడిదగ్గర కాళ ముందు దిగాడు రాజారావు.

"ఏమోయ్ రాజా, ఏమిటి కథ— చాలా హుషారుగా ఉన్నావు ?" అనడిగాడు. చదువు తున్న పుస్తకాన్ని అవతలపెట్టి రామదాసు తాత

"నీతో చాలా చెప్పాలని వచ్చాను తాతా !" అంటూ అతని పక్కనే గోడకానుకుని కూర్చు న్నాడు రాజారావు.

చెప్పమన్నట్లు చూశాడు రామదాసు.

"మీరూ చూస్తున్నారుగా. ఇక్కడి పరిస్థితులు. మావయ్య చచ్చి పోయింది ఈ మధ్యనే ఎందుకు, ఎవరు చంపారన్నది తెలియదు మనకి ఇంకా ప్రయత్నాలలోనే ఉంది. ఇక్కడి కొందరి ప్రవర్తన, నవ్వులూ నాకు వింతగా అగుపడుతున్నాయి. ఇటు వంటి వాతావరణంలో ఉంటున్నాం మనమంతా.

మా వాళ్ళకి నేను తప్ప వేరే మగ దక్షత లేదు. నాకు వాళ్ళు తప్పవేరే 'నా' అనేవారు లేరు. అయితే వీళ్ళని అంటి పెట్టుకుని కూర్చోలేను కదా— ఒకయ్య చేతిలో తలపెట్టిన వాడిని. కూర్చుని తింటే కొండలే కరిగి పోతాయంటారు. పైగా ఉద్యోగం మానలేదు వీళ్ళకోసం కాబట్టి నేను వెళ్ళక తప్పదు."

"అవును మరి— మనకి ఉద్యోగం ముఖ్యం కాదూ ?"

"అవునా అండి ! వీళ్ళని దిక్కూ దివాణం లేకుండా ఇక్కడ వదిలి వెళ్ళలేక పోతున్నాను ఎంతగా మీవంటి పెద్దవాళ్ళున్నా—"

"కదూ నాయనా— అయిన వాడివి ! ఇంత ఏం చేద్దామని ?"

"ఇందాక మా అత్తయ్యకి చెప్పాను. ఈ పరిస్థితి అంతా చెప్పి అడిగాను నా వెంట రమ్మనమని బ్రతిమాలుకున్నాను "నా వెంట వచ్చి నాకీ అవకాశం ఇస్తే మనశ్శాంతి కలుగుతుంది నీకు" అని చెప్పాను"

"ఏమన్నారు అత్తయ్యగారు ?"

"ఏముంటుంది పాపం, ఉన్న వూరు కన్న ప్రజ అని— ఈ రెంటికి ఎలా వదిలి రావడం అని బెంబేలు పడిపోతోంది"

"అవును పాపం ఈ నాటి సంబంధమా ఈ 'వూరితో' సానుభూతిగా అన్నాడు తాత

"అవుననుకోండి— అంతగా కావాలంటే నెలకొకసారో ఎప్పుడో వచ్చి అందరిని చూసుకు వెళ్ళవచ్చుగా వీళ్ళిక్కడ ఉండిపోతే నాకు వీళ్ళని గురించి ఎంత దిగులుగా ఉంటుందో ఆలోచించండి !" బాధగా అన్నాడు రాజారావు

"నువ్వు చెప్పినది చాలా బావుంది నాయనా. కొన్నాళ్ళ పాటు వాతావరణం మార్చినట్లు అవుతుంది వాళ్ళకి ఈ దిగులులోంచి ఆట విడుపుగా ఉంటుంది. ఆయన మెసిలిన ప్రాంతాలు మార్చాలి చాలా తెలివి తేటలతో చెప్పావు !"

రాజారావు ముఖం విప్పారింది

"మా వరం— అనే మా వరలక్ష్మి కూడా ఒప్పుగుందండి మా అత్తయ్యక తనూ చెబుతానంది ఆవిడా ఒప్పుకుంటుందనే నా నమ్మకం ఒప్పుకోకపోతే మీలాంటి పెద్దలు కూడా ఒకసారి చెబితే . . . ."

"తప్పకుండా ! అందరికీ ఇప్పుడు ముఖ్యం వీళ్ళకి కొంత వూరట కలిగించడం. ఆ పని నువ్వు చేస్తానంటే అంతకన్నానా ?. . . చాలా బావుంది నీ ఆలోచన"

రాజారావు తృప్తిగా నిట్టూర్చాడు పనంతా సానుకూల పడినంత ఆనందం కలిగిందతనికి అంతలో ఒక విషయం గుర్తుకొచ్చి—

"అవును గానీ తాతా, మునసబుగా రబ్బాయి గురించి కొంచెం చెబుతారూ ?" అనడిగాడు.

"ఏం కావాలి ?"

"అదే మా మావయ్య అతన్ని వద్దంటానికి కారణాలు మీరు సరిగ్గా చెప్పార్ల లేరు"

"దాందేముంది— ఆ అబ్బాయికి ఆస్తి ఉంది అందం ఉంది ఒక్కడే సుపుత్రుడు. చదువు అబ్బింది— డాక్టరీ చదువుతున్నాడు ఇన్ని హంగులుంటే కావలసిందేముంది. కొన్ని అలవాట్లు అయాయని ఆ నోటా ఆ నోటా వినబడి గప్పుమంది. అబ్బాయిగారు పట్నంలో కృష్ణలీలలు మొదలెట్టారుట— సార్థక నాయుడయాడట. నర్సులు, క్లాసుమెట్సు కాకుండా . . సరే— ఆ మాటలు మునసబు గారి చెవిన బడ్డాయి. శలవలకి వచ్చినప్పుడు కొడుకుని అడిగాడు, నేను ఏ పాపం ఎరగనన్నాడు వాడు.

"కాని ఈయనికి కొన్ని బుజువులున్నాయి. కొడుకు ప్రవర్తనని సరిచేయాలంటే పెళ్ళి చేయడమే మార్గమనిపించింది ఆయనకి చిన్నప్పుడు మీ వరలక్ష్మి, కృష్ణమూర్తి కలిసి చదువుకున్నారు ఇక్కడ అంతకు మించి మునసబుగారు, మీ మావయ్య స్నేహితులు కావడాన మొదటి నుంచి ఈ సంబంధం అవుతుందనుకున్నారు వూరి వారంతా

"అయితే ఈ పరిస్థితుల్లో మునసబు అడిగేప్పటికి మీ మావయ్య హేళనగా మాట్లాడాడుట ! — "నీ కొడుకు కీర్తి లోకం కోడై కూస్తోంది, చూస్తూ ఎలా అడిగావు ? నీ కిది సబబేనా ? నీ కొడుకుని బాగు చేయటానికి నా కూతుర్ని బలివ్వాలా ?" అనడిగాడుట.

"దాంతో భంగపడి తిరిగి పోయాడు మునసబు"

"అయితే ఆ కృష్ణమూర్తి వెంటనే వెళ్ళిపోయాడా ?"

"లేదు రెండు మూడుసార్లు మీ మావయ్యని కలుసుకుని మాట్లాడేందుకు ప్రయత్నించాడుట కాని కుదరలేదు మీ వరలక్ష్మితో మాట్లాడబోయాడుట కాని "మా నాన్న ఇష్టం లేనిదే మిమ్మల్ని చూడను కూడా అందిట" ఆ అమ్మాయి"

"ఎప్పుడు వెళ్ళాడు అతను ?"

"అతను వెళ్ళి ఒక వారం పదిరోజులవుతుంది"

"అలాగా !" సాలోచనగా అని లేచి నిలబడ్డాడు రాజారావు

తాత అతని వంకే చూస్తుండి పోయాడు

ఇంటికి రాగానే వరలక్ష్మిని పిలిచి అడిగాడు రాజారావు "మునసబు గారబ్బాయిని నీ కిద్దామనుకుంటున్నారుట కదా !" అని

వరలక్ష్మి "అవును ఆ అబ్బాయిని నా కిద్దామనుకున్నారు"అని "అదేం ప్రశ్న బావా ! తుప్రకిందులుగా అడిగావు" అంటూ నవ్వేసింది

"అదేలే, నిన్ను అతనికి— సరా ! మరెందుకు కాలేదు ? డబ్బు, అందం, చదువు అన్నీ ఉన్నాయిగా ?"

"కాని బుద్ధి లేదని మా వూరి వారందరి అభిప్రాయం అందుకనే నాన్నగారు కూడా చీవాట్లు పెట్టి తిరకొట్టారుట"

"నీ అభిప్రాయం ఏమిటి ?"

"చిన్నప్పుడు మంచివాడే ! నాన్నగారు వద్దన్నాక నన్ను చెరువు దగ్గర అడిగాడు "నన్ను గురించి చాలా అపవాదులు ప్రచారంలోకి వచ్చాయి వరలక్ష్మి, నువ్వయినా నిజం అర్థం చేసుకోవూ ?" అని. నేను మాత్రం చెప్పాను "నువ్వు మంచివాడవని నాకు నమ్మకం కలిగినా మా నాన్నగారి నిర్ణయానికి ఎప్పుడూ తల ఒగ్గుతాను కాబట్టి ఆయన్ని ఒప్పించే ప్రయత్నం చేసుకోమని"


కాస్సేపు నిశ్శబ్దం ఆవరించింది

"సాయంత్రం అలా దేవాలయంకేసి వెడదాం వస్తావా వరం ?" అడిగాడు రాజారావు

"అమ్మనడుగు— వెళ్ళమంటే వెడతాం !"

నవ్వాడు రాజారావు వరలక్ష్మికూడా ఫకాలున నవ్వేసింది

ఆలయానికి వెనకగా ఉన్న చిన్న కొలవగట్టున కూర్చుని చుట్టూ పరికించి చూశాడు రాజారావు సూర్యాస్తమయం అవుతూ మరొకవైపు నుంచి చంద్రుడు కాంతిని పుంజుకుంటున్నాడు.




"ఈ బిల్డింగ్ ఎన్ని అంతస్తులో లెక్క పెట్టేసరికి ఇదివరకున్న మెడనొప్పి పోయింది !"

"చూడు వరం సూర్య చంద్రుల సాకిగ్గా అంటే ఇటువంటి సమయమేట ! ఇటూ అటూ కాపలా కాస్తున్నారు. . . . కన్యాకుమారి పోతేనుట ఒకవైపు సముద్రంలో సూర్యుడు అదృశ్య మవడం మరొకవైపు సముద్రంలోంచి చంద్రుడు వస్తుండడం అగపడుతుందట. అటువంటి దృశ్యం అపూర్వం కదూ వరం !" అన్నాడు ఆవేశంగా.

"ప్రకృతిలో అంతగా ఉద్రేక పడేందుకు నాకేమీ కనబడదు బావా ! ప్రకృతి సౌందర్యాన్ని చూసి నేను మూర్ఛలు పోలేను. నాకు ఆవేశం చాలా తక్కువ !" అంది నవ్వుతూ వరలక్ష్మి—

"నీక తక్కువయితే అయింది కాని నేను చెప్పేంది విను వరలక్ష్మి కొన్ని మాటలు చెప్పి తీరాలని నేను తీసుకు వచ్చాను నిన్నక్కడికి !

"మాకు ఒక స్నేహితుడుండేవాడు. అతను ఢిల్లీలో యువజనోత్సవాలకి మా కాలేజినుంచి ఒకడుగా వెళ్ళాడు. అప్పుడతని అనుభవాలు విని నేను చాలా ఈర్ష్య పడేవాడిని. అతని పేరు శర్మ. మనిషి సుమారుగా ఉన్నా అతని నవ్వు అతనికి ప్రత్యేకత. చాలా చిత్రంగా నవ్వేవాడు— అతని నవ్వుచూసి అవతలి వాళ్ళు నవ్వగుండా ఉండ లేరు.

"ఇతను వెళ్ళిన బాచ్‌లో ముగ్గురు అమ్మాయి లున్నారుట. అందులో రమణి అనే అమ్మాయి ఇతన్ని పట్టుకుని "శర్మగారూ, ఒక్కసారి నవ్వరూ —ప్లీజ్ !" అని అడిగేదిట. ఇతను నవ్వితే గొల్లున నవ్వేసిందట.

"మరొకమ్మాయి— పేరు ఇందిరర— ఇతను సిగరెట్టు దులుపుకుంటుంటే అరిచేయి పట్టేది ట !

"మొదట కోశాడనుకున్నాను. తరువాత ఈర్ష్య పడేవాడిని— అటువంటి అదృష్టం పట్టనం దుకు !

"అయితే వరం, నేను అంతకన్న అదృష్ట వంతుడ్ని !"

"ఎందుకో ?" చిత్రంగా కళ్ళు పెద్దవిచేసి అడిగింది వరలక్ష్మి.

"అద్దంలో నిన్ను నువ్వు చూసుకుంటే తెలుస్తుంది ఎందుకో !"

సిగ్గుపడిపోయింది వరలక్ష్మి. "పో బావా !" అంది బుగ్గలు ఎరుపు చేసుకుంటూ !

"కలిసే !" అని కాసేపాగి "అమ్మని అడిగేలే!" అన్నాడు.

ఇద్దరూ గలగల నవ్వేశారు.

"ఫ్రాయిడ్ అని గొప్ప మనస్తత్వ శాస్త్రవేత్త ఉన్నాడు వరం! అతని సిద్ధాంతం ఏమిటో తెలుసా— చిన్నతనం నుంచి చూస్తుండడం వలన ఆడపిల్లకి తండ్రిలాంటి భర్త కావాలని, మగపిల్లాడికి తల్లి లాంటి భార్య కావాలని కోరిక ఉంటుందిట ! ..." అని ఆమెవంక చూస్తూ "నువ్వు అచ్చం మా అమ్మపోలిక !" అన్నాడు.

వరలక్ష్మి కొద్దిగా తలెత్తి, కళ్ళు ఇంకొంచెం పైకెత్తి చూస్తూ "అత్తయ్య ఎలా ఉంటుంది?" అనడిగింది.

"అచ్చం నీలాగా !"

"మరి మే ఇద్దరం ?" అడిగి మునిపంటితో కింది పెదిమ అదిమిపట్టి సమాధానం కోసం అతనివంక చూడసాగింది.


# భారీ యెత్తున దేశరక్షణకు
# ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి



అమ్మకమునకు సిద్ధముగ ఉన్నవి

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషను V.G.S. గోల్డెన్ గైడ్


**1964-1965** ... రు. 3-00

పోస్టేజి అదనం ... రు. 1-00

ప్రతులకు :— V. G. S. పబ్లిషర్సు, అమలాపురం, (తూ॥ గో॥ జిల్లా)


## రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన.

ఇంటిల్లిపాదికీ ఆనందం చేకూర్చే

ఆంధ్రసచిత్రవారపత్రిక

తప్పక చదవండి !



తెల్ల మచ్చలకు

ఉచిత వైద్యము

శక్తివంతమైన మా ఆయుర్వేద ఔషధము "శ్విత్ర మోచన్" తెల్లమచ్చలను కొద్ది రోజులలో తొలగించును సాంఘిక సంక్షేమం కొరకు 1000 రోగులకు ఒక్కొక్క పాకెట్ ఉచితంగా యివ్వబడును వెంటనే వ్రాయండి.

BIHAR KUSTA KUTIR,
P O LALBIGHA (Gaya)






మద్రాసు డిస్ట్రిబ్యూటర్సు

M/s పెరుమాళ్లు అండ్ కో

137, ఆదియప్ప నాయక్ స్ట్రీటు

మద్రాసు-1.

ఫోను నెం 23095

M/s B. వెంకటేశ్వరరావు & కో

136, పురుసువాక్కం హైరోడ్

మద్రాసు-7.

ఫోను నెంబర్లు 61552, 62574


# అసుర సంధ్య

"అందానికి నిర్వచనాలు" అన్నాడు ముగ్ధుడయిపోతూ

"ఫో బావా !" అంది బుంగమూతి పెట్టి వరవరలక్ష్మి

"మరీ బిగించావంటే ఆ కాస్త మూతీ మాయమయిపోతుంది జాగ్రత్త. అప్పుడు 'ఒకమ్మాయికి మూతి ఉందని నేనూ, లేదని నా మిత్రుడూ వాదించుకొనుచున్నాము—ఎడిటర్ మహాశయా మీరెవరితో నేకీభవించెదరు ? అనడగాలసి వస్తుంది."

ఫకాలున నవ్వింది వరలక్ష్మి.

"ఎన్ని ముత్యాలో !"

"సంతోషించాం గానీ 'నోరు లేకపోతే ఆ అమ్మడు అలా ముత్యాలు రాల్చకపోగా చిన్నప్పుడే రొమ్మున చచ్చిపోయేది' అని ఆ ఎడిటర్‌గారు . ."

"అవేం మాటలు వరం శుభమా అనమంటే చావు కబుర్లు ఎందుకు మధ్య ?"

"పద్నే, పాపం పరిహారంగా ఆలయంలోకి వెడదాంరా" అని నడిచింది వరలక్ష్మి

ఇద్దరూ కలిసి ప్రాంగణంలోకి ప్రవేశించి అక్కడున్న బంతిపూలు కాసిని కోసుకుని ఆకులో పొట్లం కట్టుకుని గుడిలోకి ప్రవేశించరు

గంట కొట్టి భగవంతుడికి నమస్కరించబోతున్న రాజారావుకి పైకి గంటవంక చూసి తల వంచుకున్న వరలక్ష్మిని చూసి నవ్వు వచ్చింది

"పొట్టి పిల్లవి—నేను సాయపడతాను ఆగు" అంటూ ఆమె నడుము పుచ్చుకుని పైకెత్తాడు

నమస్కరించడం అయ్యాక ఇద్దరూ స్తంభానికి ఆనుకుని కూర్చున్నారు. రాజారావు సిగరెట్టు వెలిగించాడు. వరలక్ష్మి "తప్పు బావా—దేవాలయం కదూ" అంది.

అతను ఆర్పేస్తూ "దేముడిమీదా, దయ్యాల మీదా నమ్మకం ఉంచుకోవడం మంచిదని గ్రహించాను వరలక్ష్మీ— ఎందుకంటే వాళ్ళు ఉంటే మనం బాగుపడతాం లేకపోతే నష్టపోయేది ఉండదు" అన్నాడు.

"అయితే నువ్వు నాస్తికుడివా బావా ఇదివరలో ?"

"ఇదివరలో నాకు కావలసినది, నా ప్రేమకి ఏకైక వారసురాలు మా అమ్మ ఆమెని ఎవరేమన్నా సహించేవాడిని కాను అప్పట్లో నిన్ను గురించి అమ్మ చెబుతున్నా నీ రూపం అస్పష్టంగా నీ మనస్సులో మెదులుతున్నా—నువ్వు నన్ను ఆదరిస్తావో లేదో అన్న భయం ఉండేది కాని ఇప్పుడు ఆ భయం లేదు నా అదృష్టం బావుంది. భగవంతుడి దయవలన నువ్వు నాదాని వయావు "

"అవేం మాటలు బావోయ్, అమ్మ అమ్మ!"

"అవును సుమీ, మాతృవాక్య పరిపాలకురాలివి కదూ—మర్చిపోయాను ఆవిడ్ని లైసెన్సు అడిగాకే!"

ఇద్దరూ నవ్వేశారు.

"సరేగాని బావా, నీ వెంట రమ్మంటున్నావు, ఏ లోపం రానియ్య నంటున్నావు గాని అసలు నీ ఉద్యోగము ఏమిటో చెప్పావుకావు !"

రాజారావు మాట్లాడలేదు.

"చెప్పవా ?"

"చెప్పకూడదు వరం !"

"నా కొక్కడా !" కళ్లలోకి చూస్తూ అడిగింది వరలక్ష్మి.

"నువ్వు మాత్రం ఎవ్వరికీ చెప్పకూడదు మరి."

"అలాగే"

"ప్రామిస్ చేయి"

"ప్రామిస్"

"నేను సి ఐ డి ని వరం"

ఉలిక్కిపడింది వరలక్ష్మి "నిజంగానా ?" అడిగింది ఆశ్చర్యంగా— అతనికి కొంచెం దూరంగా జరుగుతూ.

అతను నవ్వి ఆమెని దగ్గరకు లాక్కున్నాడు. "నిజంగా వరం, మావయ్య హత్యకేసు విని నాకే ఇది వేయించుకుని వచ్చి పనిచేస్తున్నాను ఇక్కడి వాతావరణం గ్రహించాను కాబట్టి మీ రిక్కడ ఉండటం నా కిష్టంలేదు మిమ్మల్ని బస్తీలో దింపి నేను మళ్ళీ వచ్చి ఈ కేసు అంతు తేల్చాలి. నాకున్న అనుమానాలు నాకు ఉన్నాయనుకో—ఋజువులు కావాలి .. ఏమిటలా ఎడంగా జరుగుతావు మళ్ళీ ? నేను సి ఐ డి ని అయినా, పోలీసు ఆఫీసరు నయినా నీకు మాత్రం బావనే—కాబోయే వాడినే !" అని ఆమెని ఇంకా దగ్గరకు లాక్కుని చూపుడువేలు గడ్డంకింద పెట్టి ముఖం పైకెత్తాడు.

ఆమె కండ్లు మూసుకుంది పెదవులు అదురుతున్నాయి

వెనకగా దగ్గుబడి గబుక్కున వెనక్కి చూశాడు రాజారావు రామదాసు తాత !

"ఘటికుడివే మనవడా ! మేనరికం పోనిచ్చావు కావు శుభం !" అని నవ్వాడు.

వరలక్ష్మి సిగ్గుపడి లేచి పారిపోయింది

"ముసలాడిని నన్ను చూడగానే సిగ్గొచ్చింది పిల్లకి ఆఁ ... ఇంతకీ నీవెంట వచ్చేందుకు అత్తయ్య ఒప్పుకుందా నాయనా ?"

"ఒప్పుకుంటుంది తాతా, తప్పకుండా ఒప్పిస్తుంది వరలక్ష్మి !"

"అదృష్టవంతుడివి రాజా, శుభస్య శీఘ్రం— అని అది గూడా జరిపించేయి."

"మీవంటివాళ్ల చలవ !"


"దానికేం అదెప్పుడూ ఉన్నదే" నవ్వాడు రామదాసు.

రాజారావు కూడా నవ్వుతూ మెట్లు దిగి గబగబ నడవసాగాడు

ఇంటిదాకా పోయాక గుర్తొచ్చింది— తను వరలక్ష్మి కోసం ప్రేమగా కోసిన బంతిపూలు మర్చిపోయాడని ! గిరుక్కున తిరిగి దేవాలయం కేసి నడిచాడు కాని, తీరా చూస్తే ఆలయం అంతా వెతికినా కనపడలేదు. మనస్సు చివుక్కుమంది. అతనికి. అవి లేనిదే వెళ్లకూడ దనుకున్నాడు. రామదాసు తాత తీశాడేమోనని అతని పాక దగ్గరికి వెళ్లి పిలుద్దామని కిటికీ గుండా లోపలికి చూశాడు.

లోపలి దృశ్యం చూసి కొయ్యబారిపోయాడు. రామదాత తాత తలమీదున్న విగ్గు, గడ్డం ఒక్కొక్కటి వూడదీసి పక్కన పెట్టుకుంటున్నాడు అన్నీ తీశాక అతన్ని సరిగ్గా చూశాడు రాజారావు.

అతను ముసిలాడు కాదు. యువకుడు. సుమారు ముప్పై ఏళ్లవాడు. (సశేషం)




రాజారావుకి ముచ్చెమటలు పోశాయి.

శరీరం అంతా స్వాధీనం తప్పిపోయినట్లు, కళ్లకి బైర్లు కమ్మినట్లు, నెత్తిమీద ఎవరో బలంగా కొట్టినట్లు అనుభూతి చెందాడు. అతి కష్టం మీద మనసుని అదుపులోకి తెచ్చుకున్నాడతను. భూమికి బిగించినట్లుగా ఐపోయిన అడుగుల్ని స్వాధీనం చేసుకుంటూ, తడబడుతున్న అడుగులతో, సాధ్యమైనంత వేగంగా అతను ఆలయ ప్రాంగణం దాటాడు.

ఎంత మోసం ?

రాజారావు రుమాలుతో నుదురు తుడుచుకుంటూ, నడవసాగాడు. ఈ రామదాసు, మునపటి షరీకన్న మాట ! ఆ సంగతి కొంత తను ముందుగానే పసిగట్టాడు గాని, అందులో ఇంతటి

**హావిస్**

గూడు పుఠాణీ ఉన్నదనుకోలేదు. బంతి పూల కోసం తను తిరిగి రాకపోతే ఇది ఇప్పటికైనా బైట పడేదా ?

ఇక తను తొందరపడాలి. కనీసం అత్తయ్యనూ, వరలక్ష్మినీ అన్నా దక్కించుకోవాలి.

ఇంటి గుమ్మంలో పాలేరుతో ఏదో చెబుతూ నిలబడిఉన్న సుభద్రమ్మగారు మేనల్లుడి వాలకం అతను చెరచెరా తనను నెట్టుకుంటూ లోపలికి వెళ్లటం, చూసి తెల్లబోయింది. పాలేరుతో చెప్పవలసింది చెప్పి పంపేశాక ఇంట్లోకి వచ్చింది. వంట ఇంట్లో, కుంపటి మీంచి కూరగిన్నె దింపుతూ, వీధివైపు చూస్తోంది వరలక్ష్మి. బావవాలకం ఆమెకి ఆశ్చర్యాన్నే కలిగించింది. ఏం జరిగిందో ?

సుభద్రమ్మగారు అల్లుడిగది గుమ్మం దగ్గరికి వచ్చింది. కళ్ళు మూసుకుని, మంచం మీద పడుకుని ఉన్నాడు రాజారావు. మనిషి కొంచెం రొప్పుతున్నాడు.

"నాయనా" అన్నది సుభద్రమ్మగారు.

రాజారావులో చలనం కలగలేదు.

సుభద్రమ్మగారు ఒక క్షణం ఊరుకుని "రాజా" అన్నది.

రాజారావు కళ్ళు తెరిచి అత్తయ్యని చూసి లేచి కూచున్నాడు. నుదురు రాసుకుంటూ అలాగ కొంచెంసేపు కూచుండి పోయాడు.

"ఏం జరిగింది నాయనా ? ఎవరితో నన్నా కొట్లాడావా ?" అన్నదామె.

రాజారావు ఆమె వంక అయోమయంగా చూసి "వూఁ ?" అన్నాడు.

సుభద్రమ్మగారీసారి కొంచెం కంగారు పడింది. దగ్గరగా వెళ్ళి నుదుటి మీద చెయ్యివేసి "ఒంట్లో బాగోలేదా ?" అన్నది.

రాజారావు తల విదిలించాడు. జేబులో నుంచి సిగరెట్ పెట్టె తియ్యబోయి ఆగి గుమ్మం దగ్గిరకి వచ్చి నిలబడిన వరలక్ష్మిని చూసి "కాసిని మంచినీళ్ళు తెచ్చిపెట్టు వరలక్ష్మీ" అన్నాడు.

వరలక్ష్మి మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది.

రాజారావు అవితాగి గ్లాసు కిందపెట్టి "వీధి తలుపు వేసే ఉందా ?" అన్నాడు.

వరలక్ష్మి వెనుదిరిగి చూసి "ఆ" అన్నది. ఆ పిల్లకి ఇదంతా చూస్తుంటే ఏదో గుబులు రేగసాగింది మనసులో.

రాజారావు మంచం మీద ఓ పక్కన జరిగి "మీతో ఓ సంగతి మాట్లాడాలి. కూచో అత్తయ్యా" అన్నాడు.

సుభద్రమ్మగారు గుమ్మం వారగా కూలబడింది. వరలక్ష్మి గదికి లోపలగా గుమ్మం మీద కూచుంది.

"రామదాసు మీకు ఎన్నాళ్ళనుంచి తెలుసు ?" అన్నాడతను.

సుభద్రమ్మగారికి అతనెవరో తలపుకి రాలేదు. "రామదాసెవరు ?" అన్నదామె.

"గుళ్ళో ఉంటున్న తాత కాబోలు ఏం ?" అన్నది వరలక్ష్మి.

"అతనే ! అతనిదేవూరు ?"

"మాకేం తెలుసయ్యా ? ఒకటి రెండుసార్లు మునసబుగారితో కలిసి మన ఇంటికి వచ్చాడు. దేవాలయం, తోట, కాపలా లేక పాడైపోతున్నాయని అతన్ని అక్కడ ఉండటానికి ఏర్పాట్లు చేసినట్లు ఆయనే చెప్పాడు. ముసలివాడుట. నా అన్నవాళ్ళెవరూ లేరుట. ఏం ? అతను నిన్నేమన్నా అన్నాడా ?"

"నన్నెందుకంటాడు ?"

సుభద్రమ్మగారు నవ్వి "పల్లెటూళ్ళ సంగతి

# అసుర సంధ్య

నీకు తెలీదు నాయనా ? లోకంలో ఎక్కడా ఉండనంత విచ్చలవిడి తనమూ ఇక్కడే ఉంది. ఘోషా ఇక్కడే ఉంది. ఆయన ముసిలాడు గదా? వరలక్ష్మి, నువ్వు గుడికి వెళ్ళటం నచ్చక ఏదన్నా అన్నాడేమోనని" అన్నది.

"అతను ముసలివాడు కాదత్తయ్యా !" అన్నాడు రాజారావు.

తల్లీ కూతుళ్ళిద్దరూ ఉలిక్కిపడ్డారు. సుభద్రమ్మకి రామదాసు ఒక్కసారి మనస్సులో మెదిలాడు. నెరిసీ నెరియని గడ్డమూ, ముగ్గు బుట్ట లాంటి తలా, నెమ్మదిగా మాట్లాడే అతనిగొంతూ గుర్తుకొచ్చాయి. అతను ముసిలాడు కాదా ?

"అదేమిటి బావా ?" అన్నది వరలక్ష్మి తెల్లమొహం వేసి.

"ఇందాక నువ్వు బంతిపూలు మర్చిపోయి వచ్చావు కదూ ? అవి తెద్దామని మళ్ళీ ఆలయంలోకి వెళ్ళాను. మడపంలో కనిపించలేదు. అతడేమన్నా తీశాడేమోనని పాక దగ్గిరికి వెళ్ళాను. అతను నెత్తిమీద పెట్టుకున్న విగ్గూ, అతికించుకున్న గడ్డమూ తీసేస్తున్నాడు. . . . అతనికి ముప్ఫై సంవత్సరాలుంటాయేమో ?"

కొంచెం సేపటికి దాకా ఎవరూ మాట్లాడలేదు. సుభద్రమ్మకి మతి పోయినంత పనైంది. నిన్న రాజారావు చెప్పిన మాటలు గుర్తొచ్చాయామెకి. మునసబు, రామదాసుని ఎందుకు తీసుకొచ్చాడో ఆమెకి ఆ క్షణాన అర్థమైందనిపించింది. కోపం, దుఃఖం పెల్లుబికి వచ్చాయి. ఆ సమయాన మునసబు కనిపించి ఉంటే ఆమె ఏం చేసినా చేసి ఉండేది.

వరలక్ష్మి మాత్రం నిబ్బరం తెచ్చుకుంటూ "ఎందుకు వేసుకున్నాడావేషం ?" అన్నది.

"ఆ సంగతి వేరే చెప్పాలా ?" అన్నాడు రాజారావు.

"మరి. . .వెంటనే అరెస్టు చెయ్యక పోయావా?"

సుభద్రమ్మకి ఆ మాటలేమీ వినిపించలేదు. ఆపుకోలేని దుఃఖం ముంచుకు వస్తున్నది. మరణించిన భర్త కనుల ముందు నిలిచినట్లనిపించింది. ఆ దుఃఖమే ఆమెలో కోపాన్ని వృద్ధి చెయ్యసాగింది.

"అంతేనంటావా రాజా ?" అన్నదామె.

"ఇలాంటిదేదో వస్తుందనే నేను చెవినిల్లు కట్టుకుని వాగాను మీతోటి. వినిపించుకున్నారు కాదు. లోకంలో అంతా మనలాంటి వాళ్ళే ఉండరత్తయ్యా" అన్నాడతను సగం నిష్ఠూరంగా, సగం మందలింపుగా.

వరలక్ష్మికి ఇందులో తిరకాసేమిటో అర్థం కాలేదు. "అంత కంగారెందుకు బావా ? పాలేరు మళ్ళీ వస్తాడు. వెళ్ళి కట్టి పడెయ్యి" అన్నది.

సుభద్రమ్మ దడదడ కొట్టుకుంటున్న గుండెలతో "వద్దు నాయనా ! ఆ పని మాత్రం చెయ్యకు. వాళ్ళు కిరాతకులు. నీకు తెలీదు" అన్నది.

"చూస్తూ వూరుకోమంటావా ?" అన్నది వరలక్ష్మి ఉద్రేకంగా.

"వెర్రిమాటలాడకు వరలక్ష్మీ ! వూరుకోవటానికా నేనున్నది ? ఈ సంగతి బైట పడకుండా ఒక్కరోజు చూస్తే ఆ తర్వాత వాడిపాట్ను కుక్కలు కూడా పడవు" అన్నాడు రాజారావు.

"అంటే ?" అన్నది వరలక్ష్మి.

"పోలీసులు రారూ ?"

వరలక్ష్మి బావ వంక విగాదిగా చూసి వూరుకుంది.

సుభద్రమ్మగారికి ఏం చెయ్యాలో పాలుపోలేదు. మనసులోని భయాన్నీ, ఆందోళనని బైట పెట్టుకునే స్థితి దాటి పోయిందామె. ఒక రకమైన నిర్లిప్తతా, స్తబ్ధతా ఆవరించాయామెను. కాని అంతకు మించి ఆమె కర్తవ్యం కూడా ఆమెను వెన్నుతట్టి పిలుస్తున్నది. ఇక ముందు జరగవలసింది చాలా ఉంది. తనకోసం కాదు. తన జీవితం ఆయనతోటే సమాప్తి ఐపోయింది. అభమూ, శుభమూ ఎరగని ఈ పసివాళ్ళ కోసం తను ఏదైనా చెయ్యాలి.

"ఏం చేద్దామయ్యా ?" అన్నది చివరికి.

రాజారావు సంతోషంగా పాలిగాడ్ని పిలిచి బండి కట్టించత్తయ్యా ! తెల్లారేలోపల ఈ వూరు విడిచి పోదాం" అన్నాడు.


సుభద్రమ్మగారు కూతురి వంక చూసి "ఏమే ?" అన్నది "నీ సలహా ఏమిటన్న"ట్లు.

వరలక్ష్మి "నీ ఇష్టం, బావ ఇష్టం." అన్నది. ఒక క్షణం పోయాక "అంత పారిపోవలసిన అగత్యం ఏమిటో ?" అన్నది నెమ్మదిగా.

రాజారావు తెల్లబోయాడు. మరదల్ని గురించి తాను అంతవరకూ తప్పుగా అంచనా వేశానా అనుకున్నాడతను. వరలక్ష్మిలో ఇది వరకు కనిపించని దుర్మార్గం ఇప్పుడు కనిపించిందని కాదు; ఆ అమ్మాయికి తననుకున్న దాని కన్నా ఎక్కువే తెలుసునేమోనని !

"పతే ఏమిటంటావు ?" అన్నాడు రాజారావు.

"నేననేదేమిటి బావా ? మునసబు గారూ, ఆ రామదాసూ ఎంతటి దేవాంతకులైనా మనుషులే గదా ? వూళ్ళో ఇంత మంది జనం ఉన్నారు. వాళ్ళ పేరు చెబితే గోతిలో దూకమన్నా దూకేవారు



న్నారు. వాళ్లతో ఈ సంగతి మాట మాత్రం అంటే ఆ ఇద్దర్నీ కట్టి పడేయ్యరూ ?"

"నన్ను చెప్పమంటావా ?" అన్నాడు రాజారావు ఆశ్చర్యంగా.

"ఏం చెబితే ?"

"నమ్ముతారా ?"

"ఎందుకు నమ్మరు బావా ? నీ దగ్గిర సాక్ష్యం ఉండె. కావాలంటే నేనూ చూశానని బుకాయిస్తాను. పరీక్షకి నిలబడక తప్పదుగదా ? రంగు బైట పడ్డాక ఎవరు నోరెత్తుతారు ? ఎలా ఎత్తుతారు?"

కూతురు మాటలు సమంజసంగానే కనిపించాయి సుభద్రమ్మకి. ఆ విధంగా చేస్తే కోర్టు సంగతీ, పోలీసుల సంగతీ దేవుడెరుగును గాని, ఆ నికృష్టుడి మీద పగ తీర్చుకున్నట్టన్నా అవుతుంది. నలుగురూ చుట్టూ చేరి ముఖాన ఉమ్మేస్తుంటే ఏమైపోతాడో చూడాలి ఆ మునసబు.

"నువ్వు చెప్పింది బాగానే ఉంది గాని వరలక్ష్మీ, ఒక్క సంగతి మర్చిపోయావు. ఆ రామదాసు తన గుట్టు బైటపడిందని తెలిస్తే ఒక్క క్షణం ఇక్కడ ఉంటాడా? అన్నాడు రాజారావు.

"ఎట్లా తెలుస్తుంది?" అన్నది వరలక్ష్మి.

"నువ్వు చెబుతున్నావుగా ? నలుగురికీ చెబుదామని. ఈ వూళ్లో ఎవరు మనవాళ్లో, ఎవరు పరాయివాళ్లో ? ఆ వార్త అతనికి చేరటానికి ఎంతసేపు కావాలి ?"

"ఏం సిఐడివి బావా ?" అన్నది వరలక్ష్మి.

సుభద్రమ్మగారు ఉలిక్కిపడింది. రాజారావు సిఐడీయా ? ఆశ్చర్యంతో అతని వంక చూసి "నిజమేనా నాయనా ?" అన్నది.

"నిజమే అత్తయ్యా."

సుభద్రమ్మగారు ఒక్కక్షణం ఆలోచించి "ఐతే. . . ?" అన్నది సందేహంగా.

"చెప్పు"

"రామదాసుని అరెస్టు చెయ్యవచ్చునుగా ?"

వరలక్ష్మి ఆసక్తిగా బావవంక చూసింది. ఆమె కూడా కొద్ది సేపటి క్రితం అదే అడిగింది. జవాబు రాలేదు.

"అదంత తేలిక కాదత్తయ్యా ! దానికి చాలా తతంగం ఉంది."

"మరి మనం ఈ వూరు విడిచి వెళ్ళిపోతే ఎలా అరెస్టు చేస్తావు ?" అన్నది వరలక్ష్మి.

"మళ్ళీ వస్తాను."

"అప్పుడు మాత్రం పారిపోడా ?"

"అందుకే ఆడబుద్ధి అన్నారు ! మనం అందరం వెళ్ళిపోతే వాళ్లు పీడ విరగడైందని హాయిగా ఉంటారు. నేను సట్నంలో అడుగు పెడుతూనే వారంటు పుట్టించి తిరిగొస్తాను. అంతే"

"ఏమో బావా ? అంతకన్నా నా ఉపాయమే బావుంది."


సుభద్రమ్మగారు కూడా అదే అనటంతో రాజారావు వూరుకున్నాడు. అతని మనసులో ఇందాకటి దృశ్యమే సుళ్ళు తిరుగుతోంది. అతనికి ఈ వూరు మీద అసహ్యం కలగసాగింది. ఈ వూళ్లో మనుషులంతా మొండితనం మూర్తీభవించిన వాళ్ళు. పల్లెటూళ్లంటే తనకి అంతకు మునుపు ఉన్న సదభిప్రాయం సడలి పోయింది. బహుశా ఆ రామదాసు (?) తనని చూసి ఉంటాడు. అతన్ని గురించి తన మనసులో ఉన్న అనుమానం నిజమే ఐతే చాలా గొడవ జరుగుతుంది.

"భోజనానికి లేనాయనా ! పొద్దు పోయింది" అన్నది సుభద్రమ్మగారు లేస్తూ.


భోజనం చేశాక వచ్చి తన గదిలో కూచున్నాడు రాజారావు. అతనికేం చెయ్యాలో పాలుపోవటు

50 వ పేజీ చూడండి




Agents for Andhra : అక్రెడిటెడ్ ఏజన్సీ, విజయవాడ-1



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టముగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిషశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు.1.25న. పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం). దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTHISHI (A.W.P)
P. B. 86, JULLUNDUR CITY.

## అసుర సంధ్య

21 వ పేజీ తరువాయి

లేదు. ఆడవాళ్లిద్దరూ తన మాట వినేటట్టు లేరు. మరో మార్గం, అందరికీ మంచి చేసే మార్గం ఆలోచించాలి. అతను మంచం మీద వెనక్కి వాలాడు.

ఒక అరగంట సేపు ఆలోచించాడేమో ? అత నికి ఏమీ తట్టలేదు. అతనికి తెలియకుండానే నిద్రముంచుకు వచ్చింది. వరలక్ష్మి గదిలోకి వచ్చి "పిచ్చి బావా !" అనుకుని వెళ్లి పోవటం అతనికి తెలియదు.

*   *   *

తెలతెలవారుతుండగా ఉలిక్కిపడి మేలుకు న్నాడు రాజారావు. గడియారం చూసుకుంటే ఆరుగంటలైనట్టు తెలిసింది. తనని తాను తిట్టు కున్నాడు. ఈ దిక్కుమాలిన వూరు తాను ఎందుకు వచ్చాడో ఆ కర్తవ్యం మర్చిపోయి నిద్ర పోయాడు తాను. కాని ఏం చెయ్యాలి ? ఏదో చెయ్యాలని ఉండి, ఏమీ చెయ్య లేనప్పుడు మనిషికి కలిగే బక్క కోపం అతన్ని ముంచెత్తింది. మనసంతా చికాగ్గా అయిపోయింది. కాసేపటికి తమాయించుకుని లేచి బైటికి వచ్చాడు. పెరట్లో పాలేరు చెబుతున్నదేదో ఆసక్తిగా వింటూ నిలబడి ఉన్నారు వరలక్ష్మి, సుభద్రమ్మగారూను, రాజారావు రావటం చూసి "విన్నావా బావా ?" అన్నది వరలక్ష్మి.

"ఏం జరిగింది ?" అన్నాడు రాజారావు.

"రామదాసు కనిపించటంలేదుట."

అంగుళం దూరంలో బాంబు పేలినట్లైంది రాజారావుకి. మతిపోయింది. రామదాసు కనిపిం చటం లేదా ? అంటే ?

"మునసబు గారు పిలుచుకు రమ్మని పంపిన మనిషి తిరిగొచ్చి చెప్పాట్ట. వూరంతా వెతికించా రట. ఎక్కడా లేడు. ఆ పాకలో అతని బట్టలూ, సామానూ కూడా లేదుట." అన్నది వరలక్ష్మి.

పాలేరు వంత పాడుతున్నట్టుగా "మాయలంగా ఉంది బాబూ ! ఈ వూరికేదో సేటొచ్చింది." అన్నాడు.

రాజారావు నెమ్మది మీద నిలదొక్కుకున్నాడు. 'నే చెప్పానా ?' అన్నట్టు చూస్తున్న వరలక్ష్మి వంక చూడలేక తల దించుకుని అక్కడ్నించి కదిలి పోయాడు. సుభద్రమ్మగారు అతని వెనకాలే ఇంట్లోకి వచ్చింది. వరలక్ష్మి నూతి దగ్గరకి వెళ్లింది.

ఒక గంట గడిచింది.

బైట నుంచి ఎవరో కేకవెయ్యటం వినిపిం చింది. వరలక్ష్మి వెళ్లి వీధితలుపు తీసింది. బైట నిలబడి ఉన్న మునసబును చూడంగానే ఆమెకి వళ్లు మండిపోయింది. ఆయన వెంట ఎవరో యువకుడున్నాడు. అతనున్నాడన్న లక్ష్యం కూడా ఆమెకు లేక పోయింది. కోపంతో నిలువెల్లా వణికి పోతూ "ఇంకా ఏం మొహం పెట్టుకు వచ్చా రిక్క డికి ? సిగ్గులేదూ ?" అన్నది. ఆ తర్వాత ములుకు ల్లాంటి మాటల్లో తన ఎదలోని బాధను వెళ్ల గక్కేసింది. చివర్న ధడాలున తలుపు మూసి ఇవతలికి వచ్చేసింది.

రెండడుగులు వేసి ఆగిపోయింది.

వెనకనించి అసలే భీకరంగా ఉండే మునసబు గారి గొంతు మరింత భీకరంగా వినిపించింది. కోపోద్రేకంలో గడియ వెయ్యటం మర్చిపోయింది వరలక్ష్మి. మునసబుగారు ఆ యువకుడితో లోపలికి అడుగుపెట్టి "ఆ బాబుగ తగ్గ కూతు రివి ! తెలిసీ తెలీకా రమ్మంటే ఎక్కడ్నుంచి వస్తాయి ?" అన్నాడు. వరలక్ష్మి ముఖం కంద గడ్డలా అయిపోయింది. క్రోధం నిలువంతా కంపించి వేస్తుంటే 'ఛీ !' అని ఇంటిలోకి వెళ్లి పోయింది చరచరా.

మునసబూ ఆ యువకుడూ వసారాలోకి వచ్చారు. అక్కడ వాల్చి ఉన్న మంచం మీద కూచున్నాక "అమ్మాయ్ !" అని కేక పెట్టాడు మునసబు. వరలక్ష్మి ద్వారా మునసబు రాక విన్న సుభద్రమ్మగారు శోకభారంతో క్రుంగి పోతూ లోపలనే కూచుండి పోయింది. ఆమెకి జవాబు ఇవ్వాలనిపించలేదు. వూళ్లో పని చూసుకుని తిరిగి వచ్చిన పాలేరు మునసబు గార్ని చూసి "దండాలయ్యా" అన్నాడు.

"చిన్నయ్యగారేరా ?" అన్నాడు మునసబు.



ఫిలిప్స్ అసలు మిల్క్ ఆఫ్ మెగ్నీషియా

కుటుంబమున కంతటికి

ఆదర్శప్రాయమైన


పిత్తరస విరేచనకారి

లక్షలాది ప్రజలు ఈ నమ్మకమైన పద్ధతిలో ఉపశమనము పొందుచున్నారు.



నమ్మకమైన పిత్తరస విరేచన ఔషధముగా ప్రపంచమందంతటా లక్షలాది ప్రజలచే గుర్తించబడినది. అసలైన మిల్క్ ఆఫ్ మెగ్నీషియా ఒక్కటే.

మలబద్ధము, దాని ననుసరించి కలిగే అనేక అనారోగ్య బాధలకు సురక్షితమైన, సంపూర్ణ ఉపశమనము కల్గించుటకు మిల్క్ ఆఫ్ మెగ్నీషియాని మించిన సాధనము మరియొకటి లేదు. కుటుంబ మున కంతటికి సుఖ విరేచనకారి. ఫిలిప్స్.




రిజిష్టర్డు వాడుకదారునిచే తయారుచేయబడినది.
డేన్ మెడికల్ స్టోర్స్ (మాన్యుఫాక్చరింగ్)
ప్రైవేట్ లిమిటెడ్.

"పిలుస్తానుండండి" అని వాడు లోపలికి వెళ్ళి రాజారావును పిలుచుకొచ్చాడు. రాజారావు, బైటికి వచ్చి మునసబుకీ, ఆయన పక్కన నున్న యువకుడ్ని చూసి నమస్కారం చేశాడు.

"రామదాసు పారిపోయాడు. తెలిసిందా ?" అన్నాడు మునసబు.

"తెలిసింది" అన్నాడు రాజారావు.

మునసబు ఒక్కక్షణం ఆగి "మొత్తం మీద మంచి టోపీ వేశాడు" అన్నాడు.

రాజారావు అర్థంగాక "ఎవరికి" ? అన్నాడు.

"అందరికీను. . . . తెలివైనవాడు" అన్నాడు మునసబు. ఒక క్షణం పోయాక "అన్నట్టు ఇతను మాధవరావని మా అబ్బాయి స్నేహితుడు. నిన్ననే వచ్చాడు. పల్లెటూరుకదాని, ఏమీ తోచదేమోనని మీ దగ్గరకు తీసుకొచ్చాను" అన్నాడు.

రాజారావు కరచాలనం చేశాడు.

"మీ రెక్కడ పని చేస్తున్నారు ?" అన్నాడతను.

రాజారావు తటపటాయించి "నా ఉద్యోగం సంగతి ఎందుకులెండి ? మీరు తెలుసుకోవాలిసినంత పెద్ద ఉద్యోగం ఏం కాదు ! !" అన్నాడు.

అతను జేబులో నుంచి సిగరెట్ పెట్టే అగ్గిపెట్టె తీసి "మునసబుగారు కూకలేసినా ఈ అలవాటు మానలేకుండా ఉన్నాను. . . . సిగరెట్ తీసుకోండి" అన్నాడు.

రాజారావు ఒకటి తీసుకున్నాడు.

మాధవరావు జేబులోంచి అగ్గిపెట్టె తీశాడు.

"అది కాదయ్యా రాజా ? సి. ఐ. డి.గా పని చేస్తూ ఆ సంగతి చెప్పుకోవటానికి సిగ్గు పడతావేం ?" అన్నాడు మునసబు.

రాజారావు ఉలిక్కిపడలేదు. మాధవరావు చేతిలో ఉన్న అగ్గిపెట్టె మీద అతని దృష్టి పడింది. దాని మీద ట్రేడ్‌మార్క్ కాయితం లేదు. మునసబుగారి వంకా, అతనివంకా చూసి తల దించుకున్నాడు.

"చెప్పండి" అన్నాడు మాధవరావు.

"చెబుతాను" అన్నాడు రాజారావు.

గుమ్మం వారగా వినయంగా నిలుచుని ఉన్న పాలేరు కనిపించాడు రాజారావుకి, సిగరెట్ వెలిగించుకుని ఒక దమ్ము లాగాడు. "చెప్పండి" అన్నాడు మాధవరావు తిరిగి.

* * *

బస్సు ఒక్క కుదుపుతో ఆగింది.

అతను బస్సు దిగాడు అందరితో బాటు. వాచీ చూసుకున్నాడు. ఎనిమిదిన్నర కావస్తోంది. గుడ్డిగా కాస్తున్న వెన్నెట్లో మెలికలు తిరిగి ఉన్న రోడ్డూ, దాని కిరువేపులా పెరిగి ఉన్న చెట్లూ, తుప్పలూ చూడంగానే అతనికి ప్రాణం పోయినట్లే ఐంది. కనుచూపు మేరలో ఎక్కడా వూరు లేదు. డ్రైవరూ కండక్టరూ కిందికి దిగి "ఏం చేద్దాం ?" అంటే "ఏం చేద్దాం ?" అనుకోసాగారు.

ప్రయాణీకులు ఉస్సురుమన్నారు. బస్సు చెడిపోయిందిట. ఎప్పటికి కదులుతుందో ?

అతనికో సంగతి ముందే అర్థమైంది. లేకపోతే అడవి లాంటి ఈ ప్రదేశంలో అర్థాంతరంగా బస్సు ఆగదు. ఏ నాడూ చెయ్యని పల్లెటూరి

# అపర సంధ్య

ప్రయాణం. దానికో విఘ్నం. సిగరెట్ వెలిగించుకుని కండక్టర్ దగ్గరకి పోయాడు.

"ఆ వూరా ! అదుగో ! ఆ దుబ్బులు దాటితే మరో రోడ్డు తగులుతుంది. దాని వెంటే ముక్కుకు సూటిగా వెళితే మీ వూరు వస్తుంది."

"రోడ్డు ఎంత దూరం ?"

"ఎంతోనా సార్ ! అరమైలు" .

కాళ్ల పడ్డ పాము, కరవక మానుతుందా ! అనుకుంటూ సంచితో ముందుకు కదిలాడు అతను. ఎవరో కవి రాసిన ప్రశ్నార్థకాల పద్యం గుర్తొచ్చిందతనికి. ఆ రైలు ఆరున్నరికి రావటం ఏమిటి? వచ్చిందిపో? రాత్రికి ఉండిపోకుండా తను బస్సెక్కటం ఏమిటి ? ఎక్కాడుపో ? ఈ అవాంతర ఏమిటి ?

ఏమైనా తాను వెళ్లితీరాలి.

హుషారుగా ఈలవేసుకుంటూ తను నడవసాగాడు పైకి హుషారుగా ఈలవేస్తున్నా అతనికి మనసులో బెరుగ్గానే ఉంది. పాతిక సంవత్సరాల తర్వాత ఈ కథ కదలబోతున్నది. తాను ముక్కూ మొఖం ఎరగని వాళ్లతో వ్యవహరించబోతున్నాడు. అంతేకాదు తనకి అసహ్యం, కోపం ఉన్న వ్యక్తి కూడా ఉన్నాడందులో, అతనితో నెయ్యానికి తను వెడుతున్నాడు. అది సాధించటం తన కర్తవ్యం

అమ్మ ఇచ్చిన ఆనతి అది.


అతనికి తన గతం అంతా ఒక్కసారి తలపుకు వచ్చింది. అతను గొప్పగా చదువుకోలేదు. చదువుకునేందుకు తగిన పరిస్థితులూ లేవు. తన తండ్రి శ్రీమంతుడు కాదు. చాకిరి చేసి పోషించగల తెగింపు కలది కాదు తన తల్లి. కొందరు మనుషులు మరొకరి కింద పని చెయ్యటం నామోషీ అనుకుంటారు. తన తల్లీ అంతే. తను చదువుకున్న కొద్ది పాటి చదువూ డింకీలు వల్లకలతోనే సాగింది ఉద్యోగాల్లో చేరటానికి కావలసిన కనీసార్హత సంపాదించుకోగానే ఉద్యోగంలో చేరాడు.

అతనికి ఎన్నో ఆశలుండేవి. అతని తల్లికీ ఉండేవి, మాట పట్టింపులో, పిచ్చి నమ్మకాల్లో విడిపోయి జీవితాంతం నరక వేదన అనుభవించే కుటుంబాల జాబితాలో తమ కుటుంబం కూడా చేరకూడదు. తప్పు చేయటం మానవసహజం. కాని ఏది తప్పో ఏది ఒప్పో చెప్పగల వారెవరు ? మనసులోనే కోరికల్ని కుళ్ల బెట్టుకుని, పైకి మేడిపళ్లలా మనుషులు తిరగాలన్న బుద్ధి తక్కువ శాసనం ఈ లోకంలో ఎవరు చేశారో ? అది తప్పని ఎన్నివేల సంఘటనలు గొంతెత్తి ఘోషించినా తిరిగి ఆ తప్పు జరుగుతూనే ఉంది. అది సరిదిద్దటానికి తనూ ప్రయత్నించాలి. ఆ ప్రయత్నంలో తనకు ఆసక్తి ఉన్నా, తన తల్లికి జరిగిన అపకారం, తన తల్లిని పెట్టిన క్షోభ తనని వెనక్కి లాగింది. కాని ఆమె అలా అనుకోలేదు. తనను వెళ్లమన్నది. తను ఇప్పుడు అందుకే బయలుదేరాడు.

ఈ కార్యం సాధించాలి అమ్మకోసం ! మంచి కోసం !

సిగరెట్ తర్వాత సిగరెట్ వెలిగించుకుంటూ వడివడిగా అతను నడవసాగాడు. దారికిరు వైపులా చెట్లు మందమందంగా వస్తున్న గాలికి మెల్లిగా తలలూపుతున్నాయి. ఆ చెట్ల వెనకాల ఏముందో? దూరం నుంచి చూస్తే ఆకాశాన్ని మూసెయ్యటానికి ఏదో నల్లటి తెర అక్కడ కట్టినట్టు ఉంది. దుమ్ముతో అతని పాదాలు నిండిపోసాగాయి. వేధవ పల్లెటూరి రోడ్లు తారన్నా చేసి ఉండదు సరి కదా మోకాల్లోతున ఎర్రమన్ను.

దాదాపు మైలు మైలున్నర నడిచాడతను. ఈ రాత్రికి ఎలాగైనా ఆ వూరు చేరాలన్న సంకల్పంతో అతను మొండిగా ముందుకు నడవ సాగాడు




'మీ మేనేజరుగార్ని చూడడానికి ఇంకా ఎంత టైం తీసుకుంటుందబ్బే!?...'

అలా కొంత దూరం నడిచాక 'ఓహోయ్' అన్న కేక వినిపించి అతను ఆగిపోయాడు. బాటకి కాస్తంత దూరాన ఉన్న చెట్ల మధ్య ఏదో మానవాకారం కనిపించింది. అతను ఆగటం చూసి "ఏ వూరు మనది ?" అన్నాడు అవతల మనిషి.

"పట్నం" అన్నాడతను.

"ఏ వూరు పోవాలి ?"

అతను చెప్పాడు.

"ఎక్కణ్ణుంచి ? ఇలారండి" అన్నాడతను.

చీకటికి పిడకల వేట అనిపించినా అతగాడికి వూరు పోయే దగ్గర తోవ ఏదన్నా తెలుస్తుందేమో నన్న ఆశతో అటు కదిలాడు తాను. అవతలి మనిషి ఇతను దగ్గిర దాకా వచ్చాక "ఎవరింటికెళ్ళాలేం ?" అన్నాడు. "మీది ఆ వూరేనా ?" అని అడిగాడు తను. "ఆ వూరే!... నేనడిగింది చెప్పరేం?" అన్నాడతగాడు. అతను సమాధానం చెప్పేసరికి అతగాడిలో చిత్రమైన మార్పు వచ్చింది. అతగాడికి నలభై అయిదు సంవత్సరాలుంటాయి. అతనేమో యువకుడు. వయసు ఇచ్చిన భరవాసా వల్లనో, లేక అతను చెప్పింది ఇచ్చిన భరవాసా వల్లనో పల్లెటూరి ఆసామీ బహువచనం మానేసి "అట్నాగా ? అక్కడ నీకేం పని ?" అన్నాడు.

అతను అంతా చెప్పాడు.

ఆ తర్వాత ఏం జరిగింది ? పల్లెటూరి ఆసామీ యువకుణ్ణి చూసి చీదరించుకున్నాడు. విసుక్కున్నాడు. తన తల్లి వైద్యాన్ని, అతని వైద్యాన్ని కలిగి పోశాడు. తెగిపోయిన సంబంధం తిరిగి పొడుకోవడానికి కూడా పూర్వ జన్మ సుకృతం ఉండాలన్నాడు. ఇంటి పరువు ప్రతిష్ఠలతో నిమిత్తం లేక పోయినప్పుడు ఇంటితో సంబంధం ఎందుకు ? ఈ నాడు తను నాలుగు డబ్బులు కలిగి ఉన్నాడు గనుక ఈ ప్రేమ పుట్టుకొచ్చింది. పాతికేళ్ల తర్వాత వచ్చి సాధిస్తోంది ఆ 'భడవాముండ.'

అతనికి ఆవేశం హెచ్చి పోయింది. తను వచ్చిన కర్తవ్యం మరచి పోయాడు. తన మనసులో ఉన్న అక్కసునంతా మాటల రూపంలో వెళ్ళ కక్కసాగాడు. దాంతో ముసలి అతను కూడా రెచ్చిపోయాడు. చేతిలో ఉన్న కొడవలి ఝుళిపిస్తూ "ఆ తప్పుడు ముండ కొడుకువి కాదూ నువ్వు ? ఎక్కడికి పోతై...." అని ఇంకా ఏదో అనబోయాడు తారస్థాయిలో.

అంతే !

యువకుడిలో యుక్తాయుక్త విచక్షణా జ్ఞానం నశించి పోయింది. దారిద్ర్యంతో, కడుపు మంటతో తానూ తన తల్లి బతికితే బతికామో ? కాని ఒకర్ని మోసం చెయ్యాలన్న తలంపు ఆమెకు గాని, తనకు గాని కలలో కూడా లేదు. ఆ తల్లి ఈ ఛండాలుడి కుటుంబాన్ని గురించి ముఖ్యంగా అతడి కూతుర్ని గురించి అంతగా చెప్పి ఉండకపోతే ఈ ఛాయలకూడా వచ్చి ఉండేవాడు కాదు తాను. క్రోధం నిలువెల్లా దహించి వేస్తుండగా అవతలి వ్యక్తినించి కొడవలి లాక్కున్నాడతను. ఆ ఆసామీ కూడా ఊరుకోలేదు. కొడవలి లాక్కున్నా డన్న కోపంతో బలంగా యువకుడి దవడ మీద కొట్టాడు.

మరుక్షణాన పదునుగా ఉన్న కొడవలి ఆ ముసలాడి మెడపై సర్రున గీసుకు పోయింది. చావు కేక పెడుతూ అతను నేల కూలిపోయాడు. ఇతను పక్కనున్న చెట్టుకు చేరగిల బడి పోయాడు.

# అసుర సంధ్య

నేల మీద పడిన ఆసామీ నిలవిలా తన్నుకున్నాడు. చేతిలో ఉన్న పచ్చటి రెమ్మలు పిడికిట్లో బిగుసుకు పోయాయి. కొద్ది నిముషాల్లో అతను చూస్తూ ఉండగానే ఆసామీలోంచి హంస లేచి పోయింది.

అతను హత్య చేశాడు !

చాలా సేపటి దాకా అతనికి మనసంతా మొద్దుబారినట్లై పోయింది. జరిగిన పని ఘోరమైనది. ఎవరికోసం తాను ఇంత దూరం వచ్చాడో ఆ మనిషిని తన చేతుల్తో తానే హత్యచేశాడు. తన ఒళ్ళు తాను మర్చిపోయాడు. అతను తనని తాను తిట్టుకున్నాడు. భరించరాని వేదనతో కుతకుత లాడిపోయాడు. యాంత్రికంగా జేబులో నుంచి తీసిన అగ్గిపెట్టెనూ, సిగరెట్ పెట్టెనూ కసిగా అవతలికి విసిరివేశాడు.

అక్కడ అట్లాగే ఎంత సేపు కూచున్నాడో ? చివరికి మెల్లిగా సర్వాయవాలూ కూడదీసుకుని అక్కడి నించి లేచాడు. తను మేనమామ పోలిక అని అంటూండేది అమ్మ. అది నిజమని ఈ క్షణాన బుజువైంది. తనెంత మూర్ఖుడో

---

వెంకట్రావ్ : ఏమోయ్ సుబ్బారావ్ ! ఆ డబ్బా కెమేరా ఎందుకు కొన్నట్టు ?

సుబ్బారావ్ : మా ఆవిడకు తాను అందగత్తెననే అహంకారం ఆవరించిందోయ్. దీన్తో ఫోటోతీసి చూపించి దాన్ని వదిలిద్దామని!

మాధవ్ (తెనాలి)

---

చనిపోయిన ఆ పెద్ద మనిషి కూడా అంత మూర్ఖుడు. బిగుసుకు పోయిన ఆ కట్టెకు, జరగకూడని ఈ కథకు మూలమైన ఆ కట్టెలో ఒక నాడు నివాసం చేసిన జీవుడ్ని తల్చుకుంటూ, నమస్కారం చేసి మెల్లిగా అక్కడినించి కదిలి పోయాడు.

ఆ తర్వాత చాలా రోజులు గడిచి పోయాయి. అనుక్షణమూ అదృశ్యం మనసులో మెదలసాగింది. అతనిది పశ్చాత్తాపమా ? పూర్తిగా అదే కాదేమో ? చని పోయిన మనిషి మీద అతనికి ఏ నాడూ సదభిప్రాయం లేదు. పైగా వల్లమాలిన కసి మాత్రం ఉంది. కాని అతని చావు ఇలా జరగటం, ఏ పాపమూ ఎరగని అమాయకులు అనాధులై పోవటం దారుణం. అది అలా జరగటానికి వీల్లేదు. తన తల్లి కోరిక నెరవేరాలి. ఈ కుటుంబం బాగుపడాలి. అందుకు మార్గం ఒకటే కనిపించింది.

* * *

మాధవరావు ఏమీ మాట్లాడలేదు. మునసబుగారు కళ్ళు మూసుకుని మంచం మీద అలాగే ఉండి పోయారు. గోడ కానుకుని నిలబడ్డ పాలేరు కంటికీ, మంటికీ ఏకధారగా కారుతున్న కన్నీళ్లను తుడుచుకో లేక అవస్థ పడ్డాడు.

పెరటి గుమ్మంలోకి అంతక్రితమే వచ్చిన వరలక్ష్మి, సుభద్రమ్మా స్థాణువులైన ఉండిపోయారు. చాలా సేపటికి దాకా అక్కడ భయంకరమైన నిశ్శబ్దం రాజ్యం చేసింది.

మాధవరావు గొంతు సవరించుకుంటూ "ఒక్కొక్కసారి అనిపిస్తుంది. మనకన్నా బలీయమైన శక్తి ఏదో మనల్ని ఆడిస్తున్నదని. అది ఏదో తెలుసుకో గలిగితే...." అన్నాడు.

రాజారావు జవాబు చెప్పలేదు.

"వెళ్దామా ?" అన్నాడు మాధవరావు.

రాజారావు తలవూపాడు.

"పదండి మునసబు గారూ"

మునసబు గారు కళ్ళు తెరిచి "మీరు పదండి. వస్తాను" అన్నాడు.

మాధవరావు లేచి నిలబడ్డాడు. రాజారావు లేచి అత్తయ్య, వరలక్ష్మి కూచున్న దిక్కేసి చూశాడు. వరలక్ష్మి నీళ్ళ నిండిన కళ్ళతో బేలగా చూసిందతని వైపు. ఆ ఒక్క చూపు సహస్ర కంఠాలతో ఆ అనాధయువతి క్షోభ అతనికి చెప్పినట్లైంది. అతను గభాలున అత్తయ్య పాదాల మీద వాలిపోయి భోరున పసి పిల్లవాడిలా ఏడిచేశాడు. సుభద్రమ్మగారు నోట్లో చెంగు కుక్కుకున్నది.

విధి నిర్వర్తించ వచ్చిన మాధవరావుకు కూడా కళ్ళు చెమర్చాయి.

రాజారావు తనను తాను కూడ దీసుకుని మాధవరావుతో వీధిలోకి నడిచాడు. ఇద్దరూ కొంత దూరం మౌనంగా నడిచారు. ఆ తర్వాత మాధవరావు అన్నాడు "మీరు నన్ను చూసి ఆశ్చర్య పోయినట్టు లేదే ?" అని.

"ఆశ్చర్యం దేనికి ?" అన్నాడు రాజారావు.

మాధవరావు ఒక్కక్షణం ఊరుకుని అన్నాడు. "మునసబుగారు చిత్రమైన మనిషి. ఆయనకి ఎవరంటే ప్రేమ ఉన్నదో, ఎవరంటే ద్వేషం ఉన్నదో తెలుసు కోవటం చాలా కష్టం. నన్ను ప్రత్యేకంగా పిలిపించి తీసుకొచ్చిందాయనే. ఆయన సహాయమే లేకపోతే...." ఆ తర్వాత ఏం చెప్పాలో తోచనట్టు ఆగిపోయాడతను.

రాజారావు నెలవంగా నవ్వాడు.

ఇద్దరూ మరికొంత దూరం నడిచారు. దేవాలయం దరిదాపుల్లోకి రాబోతుండగా వాళ్లకి పోలీస్ వేన్ ఎదురైంది. మాధవరావును చూసి వేన్ ఆగింది. రాజారావు చెప్పులు విడిచి దేవాలయం పక్కకి తిరిగి నిమీలిత నేత్రాలతో నమస్కారం చేశాడు. అతనిప్పుడు విచారంగా లేడు. సంతోషంగా ఉన్నాడు. అతనికి ఏమేమో చెప్పాలని ఉంది. కాని ఏదో గొంతులో అడ్డం పడుతున్నది. మనసులోనే అతను భగవంతుడికి క్షమాపణ చెప్పుకున్నాడు.

మాధవరావు అతని తిరిగి చూస్తుంటే భారమైన మనసుతో అతన్ని వేన్ ఎక్కించారు. నేరాలు అందరూ చేస్తారు. కొందరి నేరాలకు చట్టం ఉంది. కొందరి నేరాలకు చట్టం లేదు. అంటే శిక్ష లేదు. చచ్చిపోయిన రాఘవయ్యగారెలాంటి వాడో మాధవరావు, మునసబు గారి ద్వారా విని ఉన్నాడు. ఆయన చేసింది ఏమంత మంచిపని? అది ఎవరన్నా ఆలోచిస్తారా ? ఒక మనిషిని నిలువునా ప్రాణం తియ్యటం నేరం. దానికి శిక్ష ఉంది. కాని మనసుని రంపపు కోత పెట్టి జీవి

తాంతం పీల్చి పిప్పి చేసేవారి సంగతేమిటి? అది ఎవ రన్నా ఆలోచిస్తారా ? అందుకు విరుగుడు ఏముంది ?

మాధవరావుకి ఒక సంఘటన గుర్తుకొచ్చింది. తమ వూళ్ళో ఒక షావుకారు ఉన్నాడు. అతని 'వ్యాపారం' వల్ల ఎన్ని కుటుంబాలో నాశనమైనాయి. అతను ప్రతి సాయంత్రం తాన పార్కులన్నీ తిరిగి చీమల పుట్టల దగ్గర బియ్యం పిండి చల్లుతాడు. అది పుణ్యం కోసం !

మాధవరావు "మునసబుగారు రావాలయ్యా!" అన్నాడు డ్రైవరుతోటి. అతను క్రీగంట రాజారావు వంక చూస్తూ నిలుచున్నాడు రోడ్డు మీద. రోడ్ మీద పోతూన్న జనం వాన్ వంక వింతగా చూస్తూ కదిలిపోతున్నారు. రాజారావు కళ్ళు మూసుకుని వాన్‌లో కూచుని ఉన్నాడు.

మునసబుగారు మాధవరావు ఎలా హత్యా నేరాన్ని భేదించాడో పాలేరుతో విజృంభించి ఉపన్యసిస్తున్నాడు— ఆ ఇంట్లో. అదెవరు వింటు న్నారు ? వరలక్ష్మి వింటున్నదా ? ఆ పిల్ల కట్టుకున్న రంగుల మేడ కాలిపోయింది మరి ! సుభద్రమ్మ వింటున్నదా ! ఆమె ఇంటి మొండి గోడలు శిథిలమై, జీర్ణమై గాలితో కొట్టుకు పోతున్నాయి.

ఎవరూ వినటం లేదు. వినరేమో కూడా.

అయిపోయింది.

